నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
శుక్రవారం
26 ఏప్రిల్
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు

# అమ్మకానికి అభ్యర్థులు!?

రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు వుండరనేది నానుడి. ఈ నానుడి ఇప్పుడు కొత్తపుంతలు తొక్కుతుంది. నీ గెలుపే నా గెలుపు అంటూ ముఖ్య పార్టీల అభ్యర్థులు మిలాఖత్ అవుతున్నారు. చమటోడ్చి టిక్కెట్లు తెచ్చుకున్న అభ్యర్థులు డబ్బుకు ప్రత్యర్థికి దాసోహం అవుతున్నారు. ఓటమి భయం , స్థానిక పరిస్థితుల ఆధారంగా ఈ నిర్ణయానికి వస్తున్నట్లు తెలుస్తుంది. ఓడిపోతామని తెలిసి కూడా ప్రచారంలో పాల్గొని డబ్బులు ఖర్చు చేయడం అవివేకం అని భావిస్తున్నారు. గుంటూరు జిల్లాలో ఓ వర్గానికి చెందిన నియోజకవర్గంలో, పల్నాడు జిల్లాలో గతంలో ఓ మహిళా మంత్రి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో ఇరు పార్టీల అభ్యర్థులు మిలాఖత్ అయ్యారని సమాచారం.



- రూ.10 నుండి రూ.15 కోట్లకు దాసోహం అంటున్న ముఖ్యపార్టీల అభ్యర్థులు?
- ఓటమి , గట్టిపోటీ ఎదుర్కొంటున్న అభ్యర్థులు డబ్బుకు ప్రత్యర్థికి లొంగుబాటు
- సర్వేలు , స్థానిక పరిస్థితుల ఆధారంగా ఈ నిర్ణయానికి వస్తున్న అభ్యర్థులు
- ప్రస్తుతానికి గుంటూరు జిల్లాలో ఒకరు, పల్నాడు జిల్లాలో మరొకరు
- అభ్యర్థుల మధ్య ఇప్పటికే కుదిరిన బేరం , కోట్లలో డబ్బు చేతులు మారిన వైనం
- కుదిరితే నామినేషన్ల ఉపసంహరణ లేకపోతే ప్రచారానికి డుమ్మా

**గుంటూరు / పల్నాడు మేజర్ న్యూస్**

గతంలో రాజకీయ పార్టీల్లోని నాయకుల మధ్య ఆధిపత్యం కోసం హత్యలు , దాడులు జరగడం చూశాం. నాయకుల మధ్య పచ్చగడ్డి వేసినా మండేది అనే వారు. ప్రత్యర్థి ఇంటి కాకిని ఈ ఇంటిమీద వాల నిచ్చేవాళ్ళు కాదు. రాజకీయ పార్టీల కోసం తరతరాలుగా వైరం కొనసాగేది. ఎన్నికల బరిలో నిలిచే పంచాయతీ సర్పంచ్ నుండి ఎమ్మెల్యే , ఎంపీ అభ్యర్థుల దాకా కడ దాకా పోరాడే వాళ్ళు. ఆయా పార్టీల క్యాడర్ లో మనోస్థైర్యం నింపి అండగా నిలిచి ఆదుకునే వాళ్ళు. కానీ నేడు రాజకీయ నాయకుల్లో ఆ నిబద్ధత కనిపించడంలేదు. ఆర్థిక అవసరాలో లేక ఓటమి భయమో తెలియదు గాని ముఖ్య పోటీ దారులు పరస్పరం ఓ అవగాహనకు వస్తున్నారని చెబుతున్నారు. "నువ్వు గెలుస్తానంటే నేను ఒడిపోతా నాకు ఎంత ఇస్తావు " అని కొందరు బేరసారాలతో లాలూచీ పడుతున్నారనే వార్తలు గుప్పుమంటున్నాయి.

**రూ.10 నుండి రూ.15 కోట్లకు డీల్**

సొంత సర్వేలు , స్థానిక పరిస్థులు , కులమతాల ప్రాతిపదికన అభ్యర్థులు తమ గెలుపోటముల పై ముందే ఓ అవగాహనకు వస్తున్నారు. ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు అధికంగా ఉండి , అధికార పార్టీకి చెందిన బలమైన అభ్యర్థి గెలుపొందే అవకాశం వున్న చోట ప్రతిపక్ష కూటమి అభ్యర్థి దాసోహం అంటున్నారు. అదేవిధంగా ప్రభుత్వ వ్యతిరేకత వుండి అధికార పార్టీకి ఆదరణ లేనిచోట ప్రతిపక్ష కూటమి అభ్యర్థికి అధికార వైసీపీ పార్టీ అభ్యర్థి దాసోహం అంటున్నట్లు సమాచారం. అభ్యర్థుల ఈ ఉభయకుశలోపరీ ఒప్పందం ఖరీదు

మిగతా 2వ పేజీలో



# త్రిశంఖు స్వర్గంలో వాలంటీర్ వ్యవస్థ..!

వాలంటరీ వ్యవస్థ పల్నాడు జిల్లాలో త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడుతోంది. అయితే ఈ వ్యవస్థ వచ్చాక వాలంటీర్లు తమ బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించారనటంలో ఎలాంటి సందేహం లేదు. ఈ వ్యవస్థ చుట్టూ రాజకీయ చట్రం కమ్మేసింది. వృద్ధులకు, పేద ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంలో ఈ వ్యవస్థ సఫలీకృతమైంది. ఈ వ్యవస్థలో ఉన్న లోపాలను సరిదిద్దుతే ఎంతో ప్రయోజనం ఉంటుంది. అయితే ఉన్నత చదువులు చదివి న ఎంతోమంది నిరుద్యోగులు కూడా వాలంటరీ ఉద్యోగాలతో సరిపెట్టుకోవాల్సి వస్తోంది. ప్రభుత్వం జాబ్ కేలండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయకుండా నామ్ కే నాస్తిగా వాలంటరీ ఉద్యోగాలు ఇచ్చి చేతులు దులుపుకుందన్న విమర్శలు కూడా వస్తున్నాయి..

- వాలంటీర్లుగా మిగిలిపోతున్న ఉన్నత చదువు చదివిన విద్యార్థులు
- సఫలీకృతమైన వ్యవస్థలో లోపాలు సరిదిద్దాలి
- చాలీ చాలని వేతనంతో అవస్థలు

**పల్నాడు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

సేవే పరమార్ధంగా వాలంటీర్ వ్యవస్థ తమ బాధ్యతలు నిర్వహించిందనడంలో ఎటువంటి సందేహం లేదు. తాము చదువుకున్న చదువుకు సంబంధం లేకుండా తన, మన అనే వ్యత్యాసం లేకుండా తమకు కేటాయించిన కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా అందవలసిన సంక్షేమ పథకాలను, అందించడంలో నూటికి నూరు శాతం వాలంటీర్ వ్యవస్థ సఫలీకృతమైంది. తన మానస పుత్రిక వాలంటీర్ వ్యవస్థ అని, అధికారం చేపట్టిన నాటి నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రచారాలతో హెూరెత్తించారు. వాస్తవికతను పరిశీలించినట్లయితే ప్రతి ఏడాది నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్ను కేటాయించడం జరుగుతుందని, 2019 ఎన్నికల

మిగతా 2వ పేజీలో





# బాధితులకు అండగా ఉంటాం

- సూత్రధారులకు కఠినంగా శిక్ష పడేలా చూస్తాం
- ఇనుమెళ్లలో వైసిపి నేతల దాడి అరాచకం
- ఎస్పీకి ఫిర్యాదు చేసిన లావు శ్రీకృష్ణదేవరాయలు
- బాధితులను పరామర్శించిన లావు శ్రీకృష్ణదేవరాయలు

**ఈపూరు, మేజర్ న్యూస్**

ఈపూరు మండలం, ఇనుమెళ్ళ గ్రామంలో టిడిపి కార్యకర్తలపై రాళ్లు, ఆయుధాలతో వైసీపీ మూకలు చేసిన దాడి అరాచకం, అన్యాయమని ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం ఇనిమెళ్ళ గ్రామంలో టిడిపి కార్యకర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు. ప్రశాంతంగా

మిగతా 2వ పేజీలో

# అమ్మకానికి అభ్యర్థులు !?

(మొదటి పేజీ తరువాయి)

రూ.10 నుండి రూ.15 కోట్ల వరకు వుందని ఆయా పార్టీల అభ్యర్థుల సన్నిహితులు చెవులు కొరుకుంటున్నట్లు సమాచారం.

**పల్నాడు జిల్లాలో ఓ అభ్యర్థి పరిస్థితి ఇదీ**

పల్నాడు జిల్లాలో ఓ మహిళా మంత్రి ప్రాతినిధ్యం వహించిన నియోజకవర్గంలో అధికార వైసీపీ పార్టీ అభ్యర్థి, ప్రతిపక్ష కూటమి అభ్యర్థి పరస్పరం ఓ అవగాహనకు వచ్చినట్లు సమాచారం. అధికార వైసీపీ అభ్యర్థి స్థానికుడు కాకపోవడం, ఓటమికి జడిసి ఇప్పటికే స్థానిక లీడర్లు వేరే నియోజకవర్గం వెతుక్కోవడం, స్థానిక క్యాడర్ సదరు అధికార పార్టీ అభ్యర్థికి సహకరించకపోవడం వెరసి అధికార పార్టీ అభ్యర్థి ఓటమి ఖాయమని అక్కడ గట్టిగా వినిపిస్తున్న మాట. తత్వం బోధపడిన సదరు అధికార పార్టీ అభ్యర్థి ఇప్పటికే కాడె కింద పడేశారని చెబుతున్నారు. పార్టీ క్యాడర్‌తో అంటీముట్టనట్లు వ్యవహరిస్తున్నారని, ఎన్నికల ప్రచారాన్ని సైతం మమ అనిపిచేస్తున్నారని చెబుతున్నారు. ఎట్లాగూ ఓటమి ఖాయమని గ్రహించిన సదరు నేత ప్రతిపక్ష కూటమికి చెందిన అభ్యర్థితో లాలూచీ పడ్డారని చెబుతున్నారు.

**గుంటూరు జిల్లాలో ఇదీ పరిస్థితి**

గుంటూరు జిల్లాలో ఓ వర్గం అభ్యర్థులు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజక వర్గంలో ఇరు పార్టీల అభ్యర్థులు పరస్పరం ఓ అవగాహనకు వచ్చినట్లు పెద్దఎత్తున వార్తలు వినిపిస్తున్నాయి. ఇక్కడ అధికార వైసీపీ పార్టీ అభ్యర్థి బలంగా ఉండటం, ప్రతిపక్ష కూటమిలో బీజేపీ భాగస్వామ్యం వుండటంతో ఆ వర్గంలో వ్యతిరేకత, కూటమి అభ్యర్థికి వున్న ఆర్థిక అవసరాలు వెరసి ఇరు పార్టీల అభ్యర్థులు అవగాహనకు వచ్చినట్లు చెబుతున్నారు. ఇక్కడ అధికార వైసీపీ అభ్యర్థికి ప్రతిపక్ష కూటమి అభ్యర్థి దాసోహం అయినట్లు సమాచారం. ఇందుకు ప్రతిగా కోట్ల రూపాయలు చేతులు మారినట్లు చెబుతున్నారు.

**అభ్యర్థులకు ఉభయకుశలోపరి**

ఓటమి భయమో, ఆర్థిక అవసరాల నిమిత్తమో గానీ జరుగుతున్న ఈ పరస్పర అవగాహన ఒప్పందంలో భాగంగా నామినేషన్ల ఉపసంహరణ, ప్రచారంలో తూతూ మంత్రంగా పాల్గొనడం, పార్టీ క్యాడర్ ను గాలికి వదిలియేయడం, ఓటర్లకు డబ్బులు పంపిణీ చేయకుండా ఉండడం వంటివి చేయబోతున్నారని తెలిసింది. తద్వారా అధికార పార్టీ అభ్యర్థికి ఎన్నికల ఖర్చులు తగ్గుతుంది దీనితోపాటు పార్టీ ఫండ్ కింద వచ్చిన కోట్లది రూపాయలను వెనకేసుకోవచ్చని భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. అదే విధంగా ప్రతిపక్ష కూటమి అభ్యర్థికి క్యాడర్ కు రోజువారీ టీ, టిఫిన్ ఖర్చులు, బుజ్జగింపుల ఖర్చులు తదితర సకల ఖర్చులు తగ్గి ఇంటిపట్టునే వుండచ్చనే ఆలోచనలో వున్నట్లు చెబుతున్నారు. రానున్న మే నెలలో భానుడి భగ భగలు మరింత తీవ్రమయ్యే అవకాశం వుంది. తద్వారా ఈ లాలూచీల పర్వంతో అభ్యర్థులు ఇంటిపట్టునే వుండి కులాసాగా రాజకీయం చేయొచ్చనే ఆలోచన చేస్తున్నట్లు చెబుతున్నారు.

## ముస్లిం సోదరులకు అండగా పెమ్మసాని

**ఆటోనగర్ మోటార్ ఫీల్డ్ సోదరులతో పెమ్మసాని. సమావేశం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



'రాష్ట్ర ప్రయోజనార్థం పొత్తు నిర్ణయం జరిగింది. పొత్తు వల్ల ముస్లిం సోదరులకు ఎలాంటి సమస్య ఉండదు, ఇది పెమ్మసాని హామీ' అంటూ గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు మాట్లాడారు. గుంటూరులోని ఆటోనగర్లో గురువారం సాయంత్రం జరిగిన మోటార్ ఫీల్డ్ సోదరుల ఆత్మీయ సమావేశం కార్యక్రమానికి పెమ్మసాని ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెమ్మసాని గారు మాట్లాడుతూ వైసీపీ అధికారంలో ఉండగా దొడ్డిదాటున బిజెపికి సహకారం అందించిందే తప్ప రాష్ట్ర అభివృద్ధిని పట్టించుకోలేదు. కానీ ప్రజా సంక్షేమం దృష్ట్యా, రాష్ట్రంలో జరుగుతున్న అరాచకలను అరికట్టేందుకు ఎన్డీఏ కూటమి ముందస్తు చర్యలు తీసుకుందని చెప్పారు. ఆటోనగర్లో ఎన్నో ఏళ్లుగా నీటి సౌకర్యాలు అందుబాటులో లేక స్థానికులు పడుతున్న ఇబ్బందులు తన దృష్టికి వచ్చాయని ఆయన తెలిపారు. టిడిపి అధికారంలోకి రాగానే నీటి సమస్యను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని వివరించారు. నాయకులతోనూ సంప్రదించి ఇతర సమస్యలపై పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అలాగే గుంటూరు తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ టిడిపి అభ్యర్థి మహమ్మద్ నజీర్ అహ్మద్ మాట్లాడుతూ ఆటోనగర్ అభివృద్ధి చేస్తామంటూ పదేళ్లు వైసిపి ఎమ్మెల్యే కాలయాపన చేశారని, గెలిచిన తర్వాత ఒకసారి కూడా ఆటోనగర్ వైపు తొంగి చూడలేదని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణ, బీసీ నాయకులు నిమ్మల శేషయ్య, టిడిపి నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్, ముస్లిం నాయకులు సయ్యద్ ముజీబ్, టిడిపి నాయకులు భరత్ రెడ్డి, డిప్యూటీ మేయర్ షేక్ గౌస్, ఆటోనగర్ యూనియన్ ప్రెసిడెంట్ సయ్యద్ షబ్బీర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# నగరాభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు : గళ్ళా మాధవి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధితో పాటు, వెనుకబడిన శివారుకాలనిలను పైలెట్ ప్రాజెక్టుల క్రింద వేగంగా అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించు కుంటున్నట్లు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ, జనసేన,బీజేపీ ఉమ్మడి అభ్యర్థి గళ్లా మాధవి తెలిపారు. గురువారం గుంటూరు 45వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. 18వ డివిజన్ లో పలు కాలనీలకు చెందిన మహిళా వైసీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున గళ్ళా మాధవి సమక్షములో టీడీపీ కండువా కప్పుకున్నారు. వీరికి గళ్ళా మాధవి వారిని పార్టీలోకి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన మహిళలు మాట్లాడుతూ... తమకు ప్రభుత్వాల నుండి వచ్చే సంక్షేమ పథకాలతో పాటు, అభివృద్ధి కూడా కావాలని, తమ కాలనీలో అభివృద్ధి అనే మాటే లేకుండా చేసిందని డ్రైనేజీ వ్యవస్థ కూడా లేకుండా పోయిందని, దీని వలన రోగాలు ప్రబలుతు న్నాయని, అక్కడ తమ ప్రాణాలకు గ్యారెంటీ లేకుండా పోయిందని, నగరమంతా డయేరియా ప్రబలిన కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టి నట్లుగా లేదన్న ఆవేదనతో, అభివృద్ధి, సంక్షేమాన్ని అందించే సత్తా చంద్రబాబు నాయుడుకే ఉందన్న నమ్మకంతోనే తాము పార్టీలో చేరినట్లు మహిళలు తెలిపారు.గళ్ళా మాధవి మాట్లాడుతూ... నగరాన్ని గుంతలు మాయం చేసి, దీనికి టీడీపీ కారణం అంటూ 5సంవత్సరాలు గడిపేశారు. ఇప్పుడు కూడా రోడ్లు వేయలేక, గుంతలు పూడ్చలేక తమను ప్రశ్నించిన వారి పై కొంత మంది వైసీపీ కార్పొరేటర్లు ఇష్టానుసారం నోళ్ళు పారేసుకుంటున్నారని, మీకు మీ దౌర్జన్యాలకు కాలం చెల్లిందని, ఇక వైసీపీకి మిగిలింది 15రోజులే అని గుర్తుపెట్టుకొని నడుచుకుంటే మీకు, మీ వెనక ఉన్న వలస పక్షికి మంచిదని, రాజకీయాల్లో విమర్శలు, సద్విమర్శలు సహజమని అది పరిధి దాటితే ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదని మాధవి హితవు పలికారు.

# పరీక్షల సమయంలో డిఈఓ కృషికి అభినందనలు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** విద్యాశాఖ అధికారి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగినది. గతంలో వచ్చినటువంటి ఆరోపణలు అన్నియు అవాస్తవము అని తెలియజేయడం జరిగినది. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు సమయంలో సిబ్బందిని నియమించే విషయాలల్లో ఏ విధమైన అవకతవకలు జరగలేదని, ఏ సందర్భంలో కానీ పరీక్షలు జరుగు సమయాల్లోనే కానీ ఎవరి నుండి ఎవరు ఏ విధమైన ఆర్థిక లాభం పొందలేదని తెలియజేసారు. కేవలం ఎవరో కావాలని అభూత కల్పనలు సృష్టించారని తెలిపారు. పలనాడు జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను,



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డిప్యూటేషన్ పై విధులు నిర్వహిస్తున్న టువంటి సిబ్బందిని కమిషనర్ వారి ఆదేశానుసారం రిలీవ్ చేయడం జరిగినది అని తెలియజేశారు. పదవ తరగతి పరీక్షల స్పాట్ వాల్యుయేషన్ సమయంలో అక్కడ విధులు నిర్వహిస్తు న్నటువంటి ఉపాధ్యా యులు మరియు కార్యాలయ సిబ్బంది అందరికి అన్ని సౌకర్యాలు సకాలంలో ఏర్పాటు చేయడం జరిగినదనియు వేసవి సమయంలో ఎవరు ఏ విధమైన ఇబ్బందులకు గురికాకుండా మజ్జిగ , ఫ్యాన్లు మొదలగు సౌకర్యాలు అన్నియు ఏర్పాటు చేసినారని తెలియజేశారు.స్పాట్ వాల్యుయేషన్ అయిపోయిన తరువాత జిల్లా విద్యాశాఖ అధికారి అయిన ఎం వెంకటేశ్వర్లు ఏర్పాటుచేసిన సౌకర్యా లు సంతృప్తికరంగా ఉన్నాయని ఉపాధ్యాయులు తెలియజేసారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు గత సంవత్సరం కంటే అధికంగా ఉపాధ్యాయులు మరియు తల్లితండ్రులు కృషితో 86% ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. నిరాధార ఆరోపణలు చేసేటప్పుడు ఒక్కసారి ఆలోచించాలని తెలియజేసారు. సమావేశంలో నరసరావుపేట ఉప విద్యాశాఖాధికారి, యూనియన్ నాయకులు, తల్లితండ్రులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. పై విషయమై టెన్త్ స్పాట్ వాల్యూయేషన్కు హాజరైన కొంతమంది ప్రధానోపాధ్యాయులను , ఉపాధ్యాయులను జిల్లా విద్యాశాఖ అధికారి సహృదయంతో టెన్త్ స్పాట్ వాల్యూవేషన్ నుండి అనారోగ్యంతో బాధపడుతున్నటువంటి ఉపాధ్యా యుని ఉపాధ్యాయులకు మరియు ఎక్కువ వయసు కలిగినటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు మినహాయింపు ఇచ్చి ఉన్నారని సంతోషంతో తెలియజేశారు

## బాధితులకు అండగా ఉంటాం

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న పల్నాడులో గొడవలు సృష్టించడం బాధాకరం అన్నారు. ఎవరైతే ఈ ఘటనకు పాల్పడ్డారో వారికి, సూత్రధారులకు కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఘటనలో గాయపడిన టీడీపీ కార్యకర్తలు సీతారామాంజనేయులు, చలమయ్య, నాగార్జున, నాగేశ్వరరావు, కుమారిని ఈరోజు నరసరావుపేట పట్నంలోని నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అమూల్య హాస్పిటల్ లో పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కారకులపై వెనువెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ గారికి ఫోన్లో విన్నవించారు. మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# త్రిశంఖు స్వర్గంలో వాలంటీర్ వ్యవస్థ..!

(మొదటి పేజీ తరువాయి)

ప్రచారంలో ఇచ్చిన హామీని మభ్య పెట్టేందుకు వాలంటీర్ వ్యవస్థను ప్రవేశపెట్టడం జరిగినట్లుగా, ప్రస్తుత పరిస్థితులను గమనిస్తే, ఎటువంటి వారికైనా ఇట్టే అవగతమౌతుంది. వాస్తవాలను గమనించినట్లయితే ఉన్నత విద్యను అభ్యసించిన వారికి సొంత రాష్ట్రంలో సరైన ఉద్యోగ అవకాశాలు లేక, వాలంటీర్లకు ఇస్తున్నటువంటి 5వేల రూపాయల గౌరవ వేతనంతో సరిపెట్టుకోవచ్చు అనే భావన కలిగించి, పూర్తిస్థాయిలో వైయస్సార్సీపి ప్రభుత్వం సఫలీకృతమైంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సైతం బాహాటంగా వాలంటీర్ వ్యవస్థను తమ సేవకులుగా ప్రకటించిన సందర్భాలు అనేకం. 2024 సార్వత్రిక ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో, తమకు అందుతున్న 5వేల రూపాయల గౌరవ వేతనంతో ముందుకు వెళుతున్న వాలంటీర్ల పరిస్థితి, అగమ్య గోచరంగా మారింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేసి, ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులతోపాటు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను, పార్టీని మరల అధికారంలోకి తీసుకువచ్చే విధంగా ప్రతి ఒక్కరు అడుగులు ముందుకు వేయాలని ప్రత్యక్షంగా, పరోక్షంగా సదరు నాయకులు చేస్తున్నటువంటి ఒత్తిడి నిదర్శనంగా నిలుస్తుంది. వాలంటీర్ల రాజీనామా అంశంపై ఇప్పటికే గౌరవ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు వారు తగు సూచనలు చేసినప్పటికీ, రాజీనామా అంశంపై వాలంటీర్లలో గందరగోళం నెలకొంది. వాలంటీర్లుగా కొనసాగుతున్న వారిలో కొందరికి ప్రస్తుత వయసు 35 సంవత్సరములు నిండిన సందర్భమే ఇందుకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఒక ప్రక్క టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే వాలంటీర్లను కొనసాగించడమే కాకుండా, వారికి ప్రత్యామ్నాయంగా అవకాశాలు కల్పించడంతోపాటు 10వేల రూపాయల గౌరవ వేతనాన్ని అందిస్తామంటూ వాలంటీర్ వ్యవస్థకు భరోసా కల్పిస్తున్నారు. ఎటువంటి పరిస్థితులలోనైన తాము ఏర్పాటు చేసినటువంటి వాలంటీర్ వ్యవస్థ పూర్తిస్థాయిలో స్వచ్ఛందంగా (ఒత్తిళ్ళతో) రాజీనామా చేసి, పార్టీ విజయానికి కృషి చేసే విధంగా ఆయా ప్రాంతాల నాయకులు వాలంటీర్లపై ఒత్తిడి తీసుకొని వస్తున్నారు. అయితే ప్రధానంగా ఇక్కడ గమనించవలసినటువంటి అంశం వాలంటీర్లుగా కొనసాగుతున్నటువంటి కొందరు, తాము రాజీనామా చేసామనే ఉద్దేశంతో వైయస్సార్సీపి కార్యకర్తలలాగా వ్యవహరిస్తూ, పార్టీ ప్రచారంలో చురుకుగా పాల్గొంటూ, తమ భవిష్యత్తును తామే ప్రమాదపు అంచులలోకి తీసుకు వెళుతున్నారు.

# కూటమి అభ్యర్థులకు కాపునాడు మద్దతు - దాసరి రంగా



తుళ్లూరు మేజర్ న్యూస్ తాడికొండ నియోజకవర్గంలో ఉమ్మడి కూటమి అభ్యర్థులను గెలిపించాలని లక్ష్యంతో కాపునాడు పనిచేస్తుందని తాటికొండ కాపునాడు అధ్యక్షుడు దాసరి రంగారావు పేర్కొన్నారు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాపునాడు నాయకులు డోకిప ర్రు , కొత్తూరు మరియు విశదల గ్రామాలలో కాపు సోదరీ సోదరులతో కలిసి జనసేన బిజెపి తెలుగుదేశం ఉమ్మడి అభ్యర్థులైన గుంటూరు పార్లమెంటు సభ్యులు పెమ్మ సాని చంద్రశేఖర్ మరియు తాటికొండ నియోజకవర్గం అసెంబ్లీ అభ్యర్థి శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో సైకిల్ గుర్తుపైఓటువేసిగెలిపించవలసిందిగా కాపునాడు తరపున కోరడం జరిగింది సమిష్టిగా అందరూ కలిసి పనిచేస్తామని రంగా తెలిపారు ఈ కార్యక్రమంలో తాడికొండ నియోజకవర్గం తాటికొండ మండల కాపునాడు అధ్యక్షులు బాదినేని వెంకటరావు, మరియు తుళ్లూరు మండల కాపునాడు అధ్యక్షులు సురేష్ బాబు, మేడికొండూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు రాచర్ల నాగబాబు డోకిపర్రు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు గట్టు గోపి, రంగశెట్టి బిట్టు కొత్తూరు జనసేన పార్టీ అధ్యక్షులు అద్దంకి గోపి, విశదల గ్రామ కాపు పెద్దలు లింగిశెట్టి శివప్రసాద్, పెద్ద సంఖ్యలో కాపు సోదరులు పాల్గొనడం జరిగింది కాపు నాయకులందరూ కూడాను ఎన్డీఏ కి పూర్తి మద్దతు ప్రకటించినట్లు తెలిపారు

# పిట్స్‌లో ఘనంగా ఫేర్వెల్ డే వార్షికోత్సవ వేడుకలు



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండలం పరిధిలోని చింతలపూడి గ్రామంలో గల ప్రియదర్శిని ఇంజనీరింగ్ కళాశాల నందు గురువారం ఫేర్వెల్ డే వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల చైర్మన్ చందు రామారావు సెక్రటరీ చందు విజయలక్ష్మి లఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాసనమండలి సభ్యురాలు పంచుమర్తి అనురాధ హాజరయ్యారు .ముందుగా జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వచ్చిన అతిథులను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. తదుపరి విద్యార్థు లు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి చందు విజయలక్ష్మి నీటిపారుదల శాఖ ఈ.ఈ ఎన్వికె ప్రసాద్, ఏ ఈ ఈ కే ఉషారాణి కళాశాల ప్రిన్సిపల్స్ బి .జీవన్ కుమార్ టి. రాఘవేంద్ర విష్ణు .ఏ రామారావు అధ్యాపకులు అధ్యాపకేతర. సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ చందు రామారావు మాట్లాడుతూ విద్యార్థులు ఎదుగుదలకు. విద్య ఎంతో ఉపయోగపడుతుందని విద్యద్వారా. ఉన్నత భవిష్యత్తును ఎంపిక చేసుకోవాలని సూచించారు. సెక్రటరీ విజయలక్ష్మి మాట్లాడుతూ. తమ కళాశాలలో అపార అనుభవం కలిగిన అధ్యాపకులు ఉన్నారని, విద్యార్థులకు కావలసిన వసతులతో పాటు గొప్ప గొప్ప కంపెనీల ఆధ్వర్యంలో ఉద్యోగ అవకాశాలు పొందుతున్నారని అన్నారు .ప్రిన్సిపల్స్ ఏ. రామారావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి విద్యార్థుల పురోగతికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. మహిళా కళాశాల ప్రిన్సిపాల్ బి. జీవన్ కుమార్ మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యనభ్యసించే విద్యార్థులందరికీ నూటికి నూరు శాతం ప్లేస్మెంట్స్ దక్కుతుందన్నారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ పి .అనురాధ మాట్లా డుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు పోతూ ఉద్యోగ అవకాశాలను పొందాలని కోరారు. ఎన్ వి కే ప్రసాద్ ఉషారాణిలు మాట్లాడుతూ. విద్యార్థులందరూ జీవితంలో నిలబడే విధంగా తమ భవిష్యత్తును తీర్చిదిదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు. పాల్గొన్నారు.

# చివరి రోజు భారీగా నమోదైన నామినేషన్



పొన్నూరు మేజర్ న్యూస్ : అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్లు అందించేందుకు చివరి రోజైన గురువారం 12 నామినేషన్లు దాఖలు అయ్యాయి. వైయస్సార్ పార్టీ తరపున అంబటి మురళీకృష్ణ, సిద్ధినేని శ్రీనివాసరావులు, రిఫార్మ్స్ పార్టీ ఆఫ్ ఇండియా తరపున అక్కిదాసు జోసఫ్, జై భీమ్ రావు భారత్ పార్టీ తరపున మొద్దు సాంబశివరావు, తెలుగు రాజాధికార సమితి పార్టీ తరపున గోన రాబర్ట్, విదుతలై చిరుతగల్ కచ్చి పార్టీ తరపున కూరపాటి మాణిక్యరావు, నేషనల్ క్రాంతి పార్టీ తరపున అరదాల బ్రహ్మయ్య, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ తరపున అందే దిలీప్ కుమార్, ఇండియన్ లేబర్ పార్టీ తరపున గాలంకి జాన్ సామ్యూల్, తెలుగుదేశం పార్టీ తరపున ధూళిపాళ్ల నరేంద్ర, ధూళిపాళ్ల జ్యోతిర్మయి, ఇండిపెండెంట్ అభ్యర్థిగా అదాల లక్ష్మయ్య లు నామినేషన్ దాఖలు చేశారు. ఎన్నికల నామినేషన్ తీరును పరిశీలించేందుకు ఎన్నికల పరిశీలకులు నీరజ్ కుమార్ పొన్నూరు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి వచ్చారు. ఎన్నికల నామినేషన్ల నమోదు తదితర విషయాలపై ఎన్నికల రిటర్నింగ్ అధికారిని ఏ లక్ష్మీ కుమారి నీ కలిసి తెలుసుకున్నారు. వారికి పలు సూచనలు చేశారు. శుక్రవారం ఎన్నికల నామినేషన్ల పై స్క్రూటీని పరిశీలన ఉంటుందని నామినేషన్ దాఖలు చేసిన వారందరూ స్క్రూటీని కి రావాలని రిటర్నింగ్ అధికారిని ఏ లక్ష్మీకుమారి తెలిపారు.

# అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద తనికీ చేస్తున్న మండల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కె. పాపయ్య



రెంటచింతల మేజర్ న్యూస్ : మండలంలోని సత్రశాల ఏపి జెన్కో టెయిల్పాండ్ విద్యుత్ ప్రాజెక్టు ముందు ఏర్పాటు చేసిన అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద మండల ఎన్నికల నియమ నిబంధనల పర్యవేక్షణ (ఫ్లయింగ్ స్క్వాడ్)అధికారి కె. పాపయ్య నేతృత్వం లోని బృందం గురువారం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా పాపయ్య మాట్లాడుతూ గ్రామాలలో పర్యటిస్తూ, చెక్ పోస్ట్ వద్ద తనిఖీలు చేపడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమాళిని పటిష్టంగా అమలు చేయడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. 2024 మే 13 నిర్వహించనున్న సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అనుమానం వచ్చిన వాహనాలను తనిఖీ చేయడం జరుగుతందన్నారు. ప్రజలు ఒక ప్రాంతం నుంచి వేరే ప్రాంతాలకు వెళ్లు సమయంలో ఎన్నికల కోడ్ ఉన్నందున వాహనాలలో పరిమితికి (రూ.10 వేలు) మంచి నగదు. నిషేధించిన మద్యం, ఎక్కువ మొత్తంలో బంగారం, వెండి,తదితర విలువైన వస్తువులు తరలింపును నియంత్రించేందుకు చర్యలు చేపట్టామ న్నారు. ప్రజలు కూడ గ్రామాలలో ఎక్కడ అయిన ఎన్నికల నియమ నిబం ధనలకు వ్యతిరేక పనులకు పాల్పడు తున్న విషయం తెలిసిన వెంటనే ఎన్నికల సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన సి-విజిల్ యాప్ ద్వారా మా బృందానికి సమాచారం అందించాలని కోరారు. ప్రజల ఇచ్చిన సమాచారం మేరకు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం వెంటనే స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపడతామన్నారు.

# శరవేగంగా నూతన చిత్రం షూటింగ్



తెనాలి,మేజర్ న్యూస్: పట్టణానికి చెందిన దర్శకుడు కనపర్తి రత్నాకర్ దర్శకత్వంలో, శ్రీ కృష్ణ ఆర్ట్స్ నిర్మిస్తున్న చిత్రం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుంది. గత నాలుగు రోజులుగా తెనాలి పరిసర గ్రామాల్లో షూటింగ్ జరుకుంటున్న ఈ చిత్రం గురువారం తొలి షెడ్యూల్ ను పూర్తి చేసుకుంది.ఎడ్యుకేషన్,సైన్స్ పురోగతి అనే అంశాలు ప్రధాన ఇతివృత్తంగా సినిమా ఉంటుందని దర్శకుడు రత్నాకర్ వివరించారు.జులై, ఆగస్టు నెలలో మరో రెండు షెడ్యూల్స్ లో చిత్ర షూటింగ్ పూర్తి చేసుకుని నవంబర్ లో విడుదలకు సిద్ధం అవుతుందన్నారు. కేజీఫ్ ఫేమ్ చైల్డ్ సూపర్ స్టార్ లిటిల్ భాను, మాస్టర్ పుష్కర్ లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. బెల్లం కొండ వెంకట్,గోమతి,మధుకర్, వసంత యామిని, రాధ, ఆలపర్తి వెంకటేశ్వరరావు, గురుబ్రహ్మం, అజయ్ ఇండియన్, లక్ష్మి, తులసి తదితరులు ఇతర పాత్రల్లో నటిస్తున్నారని రత్నాకర్ చెప్పారు.

# మలేరియా నివారణపై అవగాహన పెంచుకోవాలి



మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : మంగళగిరి గణపతి నగర్లోని ఇందిరానగర్ యూపీహెచ్సీలో గురువారం హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రపంచ మలేరియా దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ అనూష మలేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మలేరియా దోమ కాటు వలన వచ్చే వివిధ వ్యాధుల ప్రధానమైనది ప్రమాదకరమైనది అన్నారు. ఆడ అనాఫిలిస్ దోమ మనిషిని కుట్టి శరీరంలోకి ప్లాస్మోడియం అనే వైరస్ ను విడుదల చేస్తాయన్నారు. దీంతో లివరు, ఎర్ర రక్త కణాల్లో వైరస్ వృద్ధి చెందిన కొద్ది రోజుల్లో మలేరియాకు గురవుతారన్నారు. మలేరియా సోకిన వారికి తీవ్రమైన జ్వరం, చలి, చెమట పట్టడం, తలనొప్పి, ఒళ్ళు నొప్పులు, కడుపులో తిప్పినట్లు ఉండటం, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. నిల్వ ఉన్న నీటిలో అనాఫిలిస్ దోమలు వృద్ధి చెందుతాయన్నారు. మలేరియా సోకకుండా ప్రతి ఒక్కరు నీరు నిల్వ ఉండకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. మస్కిటో కాయల్స్ కంటే దోమతెరలు వాడటం, తలుపులు, కిటికీలకు మెస్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. రాత్రి కుట్టే దోమ వల్లనే మలేరియా వస్తుందని, రాత్రి సమయంలో శరీరం కనపడకుండా బట్టలు ధరించాలన్నారు. వ్యాధి లక్షణాలు కనబడిన వెంటనే సమీపంలోని హెల్త్ సెంటర్లో ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వై జర్ జయలక్ష్మి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్స్, హెల్త్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరి నియోజకవర్గంలో తాగునీటి సరఫరాకు ట్యాంకర్ లను అనుమతించాలి

మంగళగిరి టౌన్ మేజర్ న్యూస్ : వేసవి కారణంగా తలెత్తిన తీవ్ర తాగునీటి ఎద్దడిని ప్రభుత్వం పరిష్కరించక పోగా..., ఎన్నికల కోడ్ సాకుతో సేవా కార్యక్రమాలు అడ్డుకోవడం తగదని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గురువారం గుంటూరు జిల్లా కలెక్టర్‌కు లేఖలో కోరారు.మానవతా దృక్పథంతో తాగునీరు సరఫరాకు అంగీకరించాలని వినతిలో కోరారు. మంగళగిరి పరిధిలోని నవులూరు, యర్రబాలెం, చిన కాకాని, ఆత్మకూర్, కాజా, మంగళగిరి పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో తీవ్ర తాగునీటి ఎద్దడి నెలకొందన్నారు. నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ 2022 ఏప్రిల్ 20 నుండి వాటర్ ట్యాంక్‌ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తోందని తెలిపారు.
ఎన్నికల కోడ్ కారణంగా త్రాగునీటి సరఫరా నిలిచి పోయింది. ప్రభుత్వం తీవ్ర సంక్షోభాన్ని పరిష్కరించడంలో ఘోరంగా విఫలమైందని లేఖలో పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో తాగునీటి ఎద్దడిపై ప్రభుత్వం ఒక్కసారి కూడా సమీక్ష నిర్వహించ లేదన్నారు. మానవతా దృక్పథంతో తెలుగుదేశం-మంగళగిరిలో నీటి ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా కొనసాగించేందుకు అనుమతించాలని కోరారు.

## ఎమ్మెల్యే పీఆర్కే సమక్షంలో వైసీపీలో చేరిక



మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల పట్టణంలోని 22వ వార్డుకు చెందిన 20 కుటుంబాల వారు గురువారం టిడిపి పార్టీని వీడి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేసిన సంక్షేమాభివృద్ధిని చూసి పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఇకనుండి తాము తామంతా ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వెంటే ఉండి ఆయనను గెలిపించుకు తీరుతామన్నారు.

## తులసి వనంలో గంజాయి మొక్కలాగ బొల్లా బ్రహ్మనాయుడు



వినుకొండ మేజర్ న్యూస్: తులసి వనంలో గంజాయి మొక్కలాగ ఈ బొల్లా బ్రహ్మనాయుడు ప్రవర్తిస్తున్నాడని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎండ్లూరి వీరయ్య అన్నారు. నీ భాష ,నీ బూతులు ,నీ అహంకారం చూసి మీ బొల్లా వంశీయులు సిగ్గుతో తల దించుకుంటున్నారన్నారు. 2009 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన చేబ్రోలు నరేంద్ర దగ్గర టీడీపీ కమ్మవాళ్ళ ఓట్లు చీలుస్తా అని %రూరా% పార్టీ తరుపున పోటీ చేసిన నువ్వు 50 లక్షల రూపాయల ప్యాకేజీ తీసుక్ను మాట వాస్తవం కాదా,అ దానికి నేనే ప్రత్యక్ష సాక్షిని అని ఆయన అన్నారు. అబద్ధం అయితే మీ వేల్పూరు గ్రామంలో నువ్వు కట్టిన గుళ్లో ప్రమాణం చేద్దాం రా అని సవాల్ విసిరారు.మొన్న మా ప్రధాని మోదీ నీ అబ్బా సొమ్మా అన్నావు,నిన్న ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు నీ అబ్బా సొత్తా అన్నావు.నీ అబ్బ సంగతి ఏంటి 50 రూపాయలకు దొంగ బర్రెగొడ్లు అమ్మే..బ్రోకర్ దళారి మీ అయ్యా అని,ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడ మన్నారు. మా బీజేపీ,జనసేన,టీడీపీ కూటమిలో ఎవరినైనా ఒక్క మాట అన్నవా నీ దుష్టచరిత్ర నీ బతుకు బండారం పత్రికా ముఖంగా బయట పెడతా అన్నారు.

## బహుజనులకు రాజ్యాధికారం కావాలి




మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గుండాల సైదులు నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ అన్నిప్రాంతాల నుండి కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పట్టణంలో బాణాసంచా కాలుస్తూ, నృత్యాలు చేస్తూ, డప్పు శబ్దాలతో రామ టాకీస్ లైన్ నుండి ఎమ్మార్వో ఆఫీస్ వరకు భారీ ర్యాలీగా వెళ్లి రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ కు నామినేషన్ పత్రాలు సమర్పించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 70 సంవత్సరాల నుండి మాచర్ల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ,బీసీ ల జీవితాలు మారలేదు అని గత 40 సంవత్సరాల నుండి ఒకే సామాజిక వర్గం వారు నియోజకవర్గాన్ని వాళ్ళ ఆధీనంలో పెట్టుకొని ఆస్తులు కూడబెట్టుకొని పేదవారిని ఇంకా పేదవారీగా చేశారు అని మాచర్ల ప్రాంతాన్ని అభివృద్ధి పరచాలి అంటే బహుజన సమాజ్ పార్టీ రావాలి బహుజనులకు రాజ్యాధికారం రావాలి అని నియోజకవర్గ ప్రజలు నన్ను గెలిపిస్తే మాచర్ల నుండి హైదరాబాదు రైల్వే లైనుకు ఏర్పాటుకు కృషి చేస్తానని, సాగర్ లో ఉన్న డొమెస్టిక్ ఎయిర్ లైన్ ను మినీ ఎయిర్పోర్ట్ గా మారుస్తాను అని కృష్ణానది జలాలను నియోజకవర్గంలోని అన్ని మండలాలకు నీరు అందేలా చూస్తాను. ముఖ్యంగా పేదవారి ఎదుగుదలకు చిత్తశుద్ధితో పనిచేస్తాను అన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆలోచించి ఓటు వేయాలి అని బహుజన సమాజ్ పార్టీని గెలిపించాలి అని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, మహిళలు పాల్గొన్నారు

## పేదలను ఉన్నత స్థాయిలోకి తీసుకొని వెళ్లేందుకే రాజకీయలలోకి - నిమ్మకాయల మల్లమ్మ



గురజాల, మేజర్ న్యూస్ : మహిళలకు రాజకీయం గా ఎక్కువ అవకాశాలు ఇవ్వని రాజకీయ పార్టీలు ప్రభుత్వాలు మనకు వద్దు... మహిళలకు కూడా సమాన హక్కు ఇవ్వాలని గురజాల నియోజకవర్గం అసెంబ్లీ ఎస్సీ మహిళ గంగవరపు మల్లమ్మ అన్నారు. గురువారం ఉదయం సుమారు 2000 మందితో భారీ ర్యాలీతో ఆర్డీవో కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి రమణకాంత్ రెడ్డికి తన రెండు సెట్ల నామినేషన్ పత్రాలని అందజేసింది. నిమ్మ కాయల మల్లమ్మ స్వగ్రామం మాచర్ల మండలం మారుమూల గ్రామం నాగులవరానికి చెందినది. తన చిన్నతనంలోనే గురజాల పట్టణానికి వచ్చినట్లు వచ్చిన కొంతకాలానికి తల్లిదండ్రులు కాలం చేయడంతో తానే ఒంటరిగా సుమారు 15 సంవత్సరాలుగా గురజాల పట్టణం మెయిన్ రోడ్ లో నిమ్మకాయలు అమ్ముతూ నిమ్మకాయల మల్లమ్మగా గురజాల మరియు చుట్టుపక్కన గ్రామా లకి బాగా పరిచయం అయింది. రాజకీయాల్లో రావడానికి గల కారణాలు మల్లమ్మని మీడియా మిత్రులు అడగగా గత కొన్ని సంవత్సరాలుగా రోడ్డు మీద వ్యాపారం చేస్తున్న నేను నాలాంటివారు మరికొందరు ఎక్కడి వేసిన గొంగళి అక్కడి మాదిరిగానే ఉన్నారు తప్ప కానీ ఎదుగు పొదుగు లేకుండా ఉన్నారు. మరి ముఖ్యంగా గురజాల నియోజక వర్గంలో సేవా దృక్పథంతో రాజకీయ పార్టీలకు వచ్చి డబ్బు సంపాదించుకుంటు న్నారు కానీ నిరుపేదలకు మరి ముఖ్యంగా మహిళలకు వెనకబ డిన జాతులకు ఎటువంటి అభివృద్ధి లేకపోవడంతో సమా జం కి మనం ఏదైనా చేయాలంటే రా జ కీ య ా ల తో నే సాధ్యమవుతుందని ఈరోజు నామినేషన్ వేసినట్లు తెలిపింది. ప్రతి ఒక్కరూ వెనకబ డిన తరగతులు వారు మహిళలు ప్రజలు అమూల్యమైన ఓటు నాకు వేయమని రాజకీయాలు మార్పు చెందాలంటే ఎవరో ఒకరు ముం దుకు రావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## చౌడేశ్వరి అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమంలో పాల్గొన్న యరపతినేని



పిడుగురాళ్ళ, మేజర్ న్యూస్: కొత్త గణేశునిపాడు చౌడేశ్వరి అమ్మవారి దేవాలయం నుండి పిల్లుట్ల రోడ్డులోని గంగమ్మ గుడి వరకు రోడ్డుకి ఇరువైపులా వేచివున్న ప్రజలకు అభివాదం చేస్తూ ఈ ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గురజాల నియోజకవర్గ అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి యరపతినేని ని నరసరావుపేట ఉమ్మడి పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు ని గెలిపించాలని ఎన్నికల ప్రచారం చెయ్యటం జరిగింది. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల ప్రచారంలో "సైకిల్ గుర్తుపై" ఓటు వేసి రాష్ట్ర అభివృద్ధికి పాటుపడాలని ప్రజలందరిని కోరడం జరిగింది. ఈ సందర్భంగా యరపతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ, రెండు దఫాలు ఎన్నికల ప్రచారాన్ని కొత్త గణేశునిపాడు గ్రామం నుండి ప్రారంభించి ఎన్నికల్లో విజయం సాధించడం జరిగింది. ఈసారి కూడా ఎన్నికల ప్రచారాన్ని ఇక్కడ నుండి మొదలు పెడుతున్నాను. ఈ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు జంగా వెంకట కోటయ్య , యరపతినేని రమేష్ గ్రామంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు మాచవరం మండలంలోని వివిధ హోదాల్లో ఉన్నటువంటి తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## పార్థు హాస్పిటల్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జంగా వెంకట కోటయ్య



దాచేపల్లి మేజర్ న్యూస్ : దాచేపల్లి నగర పంచాయతీ పరిధిలోని నాయుడు బిల్డింగ్ సమీపాన నూతన పార్థు హాస్పిటల్ ,తల్లి పిల్లల జనరల్ వైద్యశాలను పిడుగురాళ్ళ మాజీ జెడ్పిటిసి జంగా వెంకట కోటయ్య ప్రారంభించారు . సందర్భంగా ఆయన మాట్లాడుతూ , డాక్టర్ శాతకర్ణ చిన్నపిల్లల వైద్యులుగా దాచేపల్లి లో ఎంతో ప్రసిద్ధి చెందారని , గురజాల గవర్నమెంట్ హాస్పిటల్ లో డాక్టర్ గా పనిచేస్తూ , పేద ప్రజలకు ఎంతో సేవ చేస్తున్నారని ,ప్రజలకు సేవలు అందించడంలో ఆయనకు ఎవరు సాటిలేరని , ఇంకా ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో ముందుండాలని ఆయన కోరారు . డాక్టర్ శాతకర్ణ మాట్లాడుతూ , దాచేపల్లిలో ప్రజలు ఏదైనా జరిగితే ఎమర్జెన్సీగా పిడుగురాళ్ళ ,గుంటూరు గాని వెళ్లడానికి ఎంతో ఇబ్బంది పడుతున్నారని , అదే సమయంలో కొంతమంది ప్రాణాలు కూడా కోల్పోతున్నారని , ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో మా పార్థు హాస్పిటల్ ఎప్పుడు ముందుంటుందని సుమారు 50 పడకల హాస్పటల్ అని , అన్నివేళలా 24 గంటలు అందుబాటులో డాక్టర్లు ప్రజలకి ఉంటారని , సేవలను ప్రజలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందపాటి రమేష్ రెడ్డి , చైర్మన్ కొప్పుల సాంబయ్య , బుర్రి విజయ్ కుమార్ రెడ్డి , డాక్టర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు .

## బాధితులకు అండగా ఉంటాం ఎంపీ లావు



వినుకొండ మేజర్ న్యూస్: ఇనుమల్లో వైసిపి నేతల దాడి అరాచకమని ఎంపీ లవకుశదేవరా యలు అన్నారు. ఘటన కారకులు, ఘటన సంబంధించిన సూత్రధారులను కఠినంగా శిక్షించేంతవరకు బాధితులకు అండగా ఉంటామన్నారు. బాధితులను నరసరా వుపేట హాస్పటల్లో లావు శ్రీకృష్ణదేవరాయలు పరామర్శించారు. ఈపూరు మండలం, ఇనుమెళ్ళ గ్రామంలో టిడిపి కార్యకర్తలపై రాళ్ళు,ఆయుధాలతో వైసీపీ మూకలు చేసిన దాడి అరాచకం, అన్యాయమని ఉమ్మడి కూటమి నరసరా వుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవ రాయలు ధ్వజమెత్తారు. బుధవా రం సాయంత్రం ఇనిమెళ్ళ గ్రామంలో టిడిపి కార్యకర్తలపై చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు.ప్రశాంతంగా ఉన్న పల్నాడులో గొడవలు సృష్టించడం బాధాకరం అన్నారు.ఎవరైతే ఈ ఘటనకు పాల్పడ్డారో వారికి, సూత్రధారులకు కఠినంగా శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామ న్నారు. ఘటనలో గాయపడిన టీడీపీ కార్యకర్తలు సీతారామాంజనేయులు, చలమయ్య, నాగార్జున, నాగేశ్వరరావు, కుమారిని .. ఈరోజు నరసరా వుపేట పట్నంలోని నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో అమూల్య హాస్పిటల్ లో పరామర్శిం చారు. వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కారకులపై వెనువెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ బిందుమాధవ్ గారికి ఫోన్లో విన్నవించారు.మంచి వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# జేఈఈ మెయిన్ ఫలితాలలలో శ్రీ చైతన్య ప్రభంజనం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆల్ ఇంజియా జేఈఈ మెయిన్ 2024కు సంబంధించిన ఫలితాలలో శ్రీ చైతన్య విద్యాసం స్థలలో ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 1వ ర్యాంకు కె సి. భసవ రెడ్డి హాల్ టికెట్ నెంబర్ 240310618179 సాధించి అగ్రస్థానంలో నిలిచారని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు హద్దు లు లేవని ఎల్లలు దాటి నాణ్య మైన విద్యను విద్యార్థులకు దగ్గర చేస్తున్న శ్రీ చైతన్య విద్యా సంస్థలు మరెన్నో ర్యాంకులను సాధించాయన్నా రు. ఆల్ ఇండియా ఓపెన్ కేటగిరిలో 3వ ర్యాంకు టి నికిలేష్ హాల్ టికెట్ నెంబర్. 24031081 3888, 6వ ర్యాంకు హిమాన్స్ తాలార్ హాల్ టికెట్ నెంబర్ 240310580 429, 9వ ర్యాంకు రెడ్డి అనీల్ హాల్ టికెట్ నెంబర్ 240310 238514 లతో పాటు 100 లోపు 25 ర్యాంకులు, 200 లోపు 46 ర్యాంకులు వచ్చాయని తెలియజేస్తు న్నందుకు సంతోషంగా ఉంది అన్నారు.గుం టూరు జోన్ నుండి అన్ని కేటగిరిలో కలిపి ఎస్ భార్గవ్ సాయిరాజ్ 36 వ ర్యాంకు, కె . సుమంత్ రెడ్డి 70వ ర్యాంకు, పి.పవన్ కుమార్ 131వ ర్యాంకు, కె లోకేషన్ 157వ ర్యాంకు, షేక్ రియాజ్ 166వ ర్యాంకు, ఎస్ వెంకట అశ్విత 340వ ర్యాంకు, కె రమణ గోపాల్ 394వ ర్యాంకు, పి .జ్యోతిక 410వ ర్యాంకు, కె తేజ వర్ధన్ 629వ ర్యాంకు, వి.స్నేహప్రియ 683వ ర్యాంకు, పి మణికంఠ 793వ ర్యాంకు, జి రుషిత రెడ్డి 924వ ర్యాంకు లతో పాటుగా 1000 లోపు 12 మంది, 2000 లోపు 35 మంది, 5000 లోపు 72 మంది, 10000 లోపు 153. మంది సాధించారు.ఈ ర్యాంకులు సాధించిన విద్యార్థులను అకడమిక్ డైరెక్టర్ బొప్పన సుష్మ అభినందించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ దుర్గా ప్రసాద్ డీన్స్ కిషోర్ కుమార్, చంద్రశేఖర్, క్రిష్ణ అసోసియెట్ డీన్ హరి బాబు, ప్రిన్సిపాల్స్ బాల సుబ్రమణ్యం ర్యాంకులు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు, వారి పేరెంట్స్ కు ఆధ్యాపకులు అభినందనలు తెలియజేశారు.

# అంబరాన్నంటిన అంబటి నామినేషన్ సంబరం

సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ : సత్తెనపల్లిని జన సునామీ ముంచెత్తింది. కొద్దిసేపు స్తంభించి పోయింది. జగన్నామ స్మరణ,జై అంబటి నినాదాలతో మార్మోగిపోయింది. గుండెలదిరెలా డిజేల మోతలు, రహదారులు కనిపించని రీతిలో జనాలు. అంబటి సైతం ఊహించిన రీతిలో జన ప్రభంజనం ఆయన నామినేషన్ కు తరలివచ్చింది. అపారమైన అభిమానంతో పల్లెలన్నీ కదిలి వచ్చాయి. కుటుంబ సమేతంగా వచ్చిన జనాన్ని చూసి జాతరలా పట్టణం మురిసిపోయింది. వైయస్సార్ సిపి అభ్యర్థిగా అంబటి రాంబాబు నామినేషన్ కార్యక్రమం దిగ్విజయమైంది. సర్వమత ప్రార్థనలతో ప్రారంభమై.. చివరి రోజు అంబటి నామినేషన్ దాఖలు చేసేందుకు ముందుగా ఆయన నివాసం వద్ద సతీమణి విజయలక్ష్మి హారతి ఇచ్చారు. పట్టణంలోని మసీదులో ముస్లిం సోదరుల తో కలిసి నమాజ్ చేసారు. ధూళిపాళ్ల భాగ్యనగర్ కాలనీలో అగాపే చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. రాజుపాలెం మండలం దేవరంపాడు వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ప్రచార రథంపై ర్యాలీ సాగింది. అటుగడుగునా హారతులు.. క్రేన్ తో గజమాలలను కొండమోడు వద్ద నుంచి సత్తెనపల్లి వరకు ప్రధాన రహదారిలోని ప్రతి గ్రామంలోనూ మంత్రి అంబటికి అపూర్వ స్వాగతం లభించింది. హారతులు తో మహిళలు బ్రహ్మరథం పట్టారు. చౌటపావా పాలెం, ధూళిపాళ్ల వద్ద క్రేన్ తో భారీ గజమాలలను అంబటి కి అలంకరించారు. రాజుపాలెంలో భారీగా తరలివచ్చిన జన సందోహం చూసి వారితో కలిసి అంబటి కొంత దూరం పాదయాత్ర చేశారు. ధూళిపాళ్లలో స్థానిక నాయకులు 108 గుమ్మడికాయలతో అంబటి కి దిష్టి తీయించారు. చెక్ పోస్ట్ వద్ద కేరళ రాష్ట్ర వస్త్ర ధారణతో చేసిన డ్రమ్స్ , తీన్మార్లతో డప్పుల వాయిద్యం, కోలాటాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ర్యాలీలో పాల్గొన్న పార్లమెంట్ అభ్యర్థి అనిల్ మార్గమధ్యంలో యన్నదేవి వద్ద నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి అనిల్ కుమార్ యాదవ్ ర్యాలీలో పాల్గొన్నారు. ఆయన రాకతో శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెల్లుబికింది.జై అనిల్ అన్న జై జై అనిల్ అన్న , జై అంబటి అంటూ నినాదాలు మార్మోగిపోయాయి. అంబటికి అనిల్ శుభాకాంక్షలు తెలియజేశారు. పూర్వ శాసనస భ్యులు యర్రం వెంకటేశ్వర రెడ్డి, గుంటూరు ఏఎంసీ చైర్మన్ నిమ్మకాయల రాజనారాయణ ,రూరల్ పార్టీ అధ్యక్షులు రాయపాటి పురుషోత్తమరావు తో కలిసి నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. 40 వేల మందికి పైగా హాజరైన వైయస్సార్ సిపి జనవాహినితో అంబటి నామినేషన్ సంబరం సంబరాన్ని అంటింది.దిగ్విజయంగా ముగిసింది. కార్యక్రమంలో పర్యావరణ కార్పొరేషన్ చైర్మన్ గుబ్బా చంద్రశేఖర్, పూర్వ గ్రంథాలయాల సంస్థ చైర్మన్ చిట్ట విజయభాస్కర్ రెడ్డి , పల్నాడు జిల్లా వైద్య విభాగం అధ్యక్షులు గజ్జల నాగభూషణ్ రెడ్డి, డాక్టర్ గీత హసంతి, డైమండ్ బాబు నియోజకవర్గ నాయకులు , ప్రజాప్రతినిధులు, వైయస్సార్సీపి అనుబంధ సంఘాల బాధ్యులు, క్రియాశీలక కార్యకర్తలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు



# పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఎమ్మెల్యే గా చేయడానికి మేము సిద్ధం ఉమా



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతల లోని శివాలయం బజార్, గంధం వారి బజారులో ఈ రోజు ఎన్నికల ప్రచారంలో భాగంగ ఇంటింటికి వెళ్లి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ,ఎంపీ అనిల్ కుమార్ యాదవ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే తల్లి రాములమ్మ చెల్లి నాగమణి, ఓటర్లను అభ్యర్థించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్డుమీద వేసిన మేము సిద్ధం ఫోటోగ్రఫీ చాలా బాగా ఉందన్నారు, మోర్తాల ఉమామహేశ్వర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు మద్దిరాల కృష్ణారెడ్డి, పల్నాడు జిల్లా బిసి సెల్ ఉపాధ్యక్షుడు పూజల రామయ్య, అన్నపురెడ్డి సాంబ, కర్నాటి గోపి, జడ్పిటిసి సొంటి రెడ్డి నర్సిరెడ్డి, ఎంపీపీ పాముల సంపూర్ణమ్మ, బొంకూరి తిరుపతిరావు, పులి గంగిరెడ్డి, గానుగ పంట బ్రహ్మరెడ్డి, పులి ఓబుల్ రెడ్డి, పెద్ద సంఖ్యలో అభిమానులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రెంటచింతల లో ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీ



రెంటచింతల మేజర్ న్యూస్ : మండల కేంద్రమైన రెంటచింతలలో ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.యన్.కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో పి.హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డా. కృష్ణా రెడ్డి మాట్లాడుతూ దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల్లో మలేరియా చాలా ప్రమాదమని, దోమలు పుట్టకుండా మరియు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు.హెచ్.ఎస్ కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ఫ్రైడే డ్రైడే పాటించడం వల్ల, నీటి నిల్వలను తొలగించడం వల్ల దోమల పెరుగుదలను అరికట్టవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో MPHEO AD. శర్మ , హెల్త్ సూపర్వైజర్లు,సి.హెచ్. అంకమ్మ రావు,లక్ష్మి ప్రసన్న,నిర్మలా , ఏ. ఎన్.ఎమ్ లు, %మీనూం%, హెల్త్ అసెస్టెంట్ లు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యాపారికి విద్యుత్ ఏవో బెదిరింపులు



సత్తెనపల్లి,మేజర్ న్యూస్: పట్టణంలోని దేవి ఏజెన్సీస్ నందు సగం ధరకే వస్తువులు ఇవ్వాలని డిమాండ్ చేసి,తర్వాత అక్రమంగా నోటీసులు ఇచ్చి షాపు యజమానినీ బ్లాక్ మెయిల్ చేసేందుకు ప్రయత్నించారన్న విద్యుత్ శాఖ ఏవో శ్రీనివాసరావు పై జిల్లా అధికారి రాజశేఖర్ విచారణ చేపట్టారు. గురువారం దేవి ఏజెన్సీస్ షాపు యజమాని కొలగాని శ్రీనివాసరావును కలసి జరిగిన సంఘటన గురించి అడిగి తెలుసుకున్నారు.సీసీ ఫుటేజ్ ను పరిశీలించి వెళ్లారు.అసలు నోటీసులు ఇచ్చేందుకు ఏవో కు అధికారం లేకపోయినా నిబంధనలు ఉల్లంఘించి నోటీసుల పేరుతో వ్యాపారిని బెదిరించడం పట్ల ఎవోపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

# ప్రచారంలో దూసుకుపోతున్న పిన్నెల్లి రమాదేవి



మాచర్ల మేజర్ న్యూస్ : మాచర్ల నియోజకవర్గ వైసిపి అభ్యర్థి ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సతీమణి రమాదేవి ప్రచారంలో దూసుకుపోతున్నారు.ఇందులో భాగంగా గురువారం మాచర్ల మండలంలోని 7వ మైలు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో జరిగిన సంక్షేమం మరియు అభివృద్ధిని వివరిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కార్యకర్తలు అభిమానులు మహిళలు ఆమెకు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలుకుతూ హారతులిస్తూ అక్కున చేర్చుకుంటున్నారు.

# పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఐ.జి సర్వశ్రేష్ట త్రిపాఠి



రెంటచింతల మేజర్ న్యూస్ : రెంటచింతల మండలం లోని సమస్యాత్మక గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఐ.జి గురువారం నాడు పరిశీలించారు.ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఐ.జి సర్వశ్రేష్ఠ త్రిపాఠి %ఖూా% అన్నారు. రెంటచింతల మండలంలోని సమస్యాత్మక గ్రామాలలో పర్యటించి అధికారులకు తగు సూచనలు ఇచ్చారు.రెంటాల గ్రామంలో పోలింగ్ బూత్ లలో ఏర్పాటు చేసిన వెబ్ కెమెరాల పనితీరును పర్యవేక్షించారు. మండలంలో సమస్యాత్మక గ్రామాలు ఎన్ని? పోలింగ్ శాతం ఎంత ఉంటుంది? రెంటాల ఎందుకు సమస్య ఆత్మక గ్రామంగా మారింది?గడిచిన కాలం లో ఎలాంటి సంఘటనలు చోటుచేసుకున్నాయి?అని ఎస్సై కె.వెంకటనారాయణ రెడ్డి ని అడిగి తెలుసుకున్నారు.ఎస్సై మాట్లాడుతూ రెంటాల గ్రామంలో పోలింగ్ శాతం ఎక్కువగా నమోదవుతుందని, ప్రశాంతమైన వాతావరణంలోనే గడిచిన కాలం లో ఎన్నికలు జరిగాయని,ఎలాంటి ఘర్షణలు లేవు అని తెలిపారు. అనంతరం ఐ.జి సర్వ శ్రేష్ట త్రిపాటి మంచికల్లు గ్రామంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించి ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులకు,అధికారులకు సూచించారు. గ్రామంలో ప్రజలతో మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఎవరైనా అల్లర్లకు పాల్పడడం కానీ, అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు.ఈయన వెంట గురజాల డివిజన్ డీఎస్పీ.పల్లపు రాజు,ఎస్సై కె.వెంకటనారాయణ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 19 మంది 27 చోట్ల నామినేషన్ దాఖలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల నామినేషన్లలో భాగంగా గురువారం ది.25-4-2024 గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి 19 మంది 27 సెట్ల నామినేషన్లు దాఖలు చేయడం జరిగింది.

1.విడదల వేణుగోపినాద్ , వై.యస్.ఆర్.సి.పి
2.నీలం ప్రసాద రావు, జై భీమ రావు భారత్ పార్టీ
3.కోటికల అనిత, ఇండిపెండెంట్
4.ముటుకూరి శివ దుర్గ ప్రసన్న, ఇండిపెండెంట్
5.పాలకాయల శ్రీనివాసరావు, ఇండిపెండెంట్
6.విజేంద్ర రావు జంగా, ఇండిపెండెంట్
7.ఉడత సత్య ప్రమోద్, యుగ తులసి పార్టీ
8.పల్లెబోయిన స్వాతి, ఇండిపెండెంట్
9.షేక్ సైరాబాను, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ (2 సెట్స్)
10.కనుపర్తి సాయి శరత్, నవతరం పార్టీ
11.తుమ్మూరు మాధవి, ఇండిపెండెంట్
12.నూనె పవన్ తేజ నాయుడు, ఇండిపెండెంట్
13.షేక్ ఉమర్ బాష, జన సహాయక శక్తీ (2 సెట్లు)
14.గళ్ళా మాధవి, తెలుగుదేశం పార్టీ
15.చిల్లర సునీత, ఇండిపెండెంట్
16. రాచ మల్లికార్జున రావు, ఇండిపెండెంట్
17.చింతపల్లి వెంకట రామయ్య, ఇండిపెండెంట్
18.విడదల రజిని, ఇండిపెండెంట్
19. చెరుకుపల్లి జోషి రంగనాద్, జై భారత్ నేషనల్ పార్టీ
20.గళ్ళా రామచంద్ర రావు, తెలుగు దేశం పార్టీ
21.సముద్రాల చినకోటయ్య, ఇండిపెండెంట్
22.గుండు కనకరత్నం, ఇండిపెండెంట్
23.విడదల రజిని, వై.యస్.ఆర్.సి.పి
24.నక్కా జాకబ్ విద్య సాగర్, విడుదలై చిరుతైగల్ కట్చి
25.చుక్క అరవింద్, తెలుగు రాజాదికార సమితి పార్టీ

నామినేషన్ పత్రాలను పచ్చిమ నియోజికవర్గ రిటర్నింగ్ అధికారి కె. రాజ్యలక్ష్మి కి అందించారు.

## ఎన్నికల విధులు నిర్వర్తించే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం నేటితో ముగింపు

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఎన్నికల విధులలో పాల్గొంటున్న ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తు చేసుకొనుటకు నేడే (ఏప్రిల్ 26) చివరి రోజని నగర పాలక సంస్థ అదనపు కమీషనర్ మరియు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి(ఆర్ఓ) కె.రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ %ఆ% ఆర్ఓ మాట్లాడుతూ, ఎన్నికల విధులు కేటాయించబడిన ప్రభుత్వ అధికారులు, సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ని తొలుత ఈ నెల 22వ తేదీలోపు ఇవ్వాలని ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు ఇచ్చిందని, ప్రస్తుతం 26వ తేదీ వరకు గడువు పొడిగించిందని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజక వర్గం (94) పరిధిలో ఎన్నికల ప్రక్రియలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు, ఉద్యోగేతరులు (వీడియోగ్రాఫర్స్, డ్రైవర్లు మొదలుగు వారు) వారి యొక్క ఓటు ఏ నియోజకవర్గంలో ఉన్నప్పటికిని, జిఎంసిలోని ఎలక్షన్ సెల్ నందు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ వద్ద ఫారం-12 కు సంబందించిన వివరాలు అందించాలని తెలియచేశారు. పోస్టల్ బ్యాలెట్ కోసం ఈ నెల 26 వ తేదీ శుక్రవారం లోపు నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో ఎలక్షన్ సెల్ నందు ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ హెల్ప్ డెస్క్ లో ఫారం-12(2 కాపీలు) అందించాలని తెలిపారు. ఫారం-12తో పాటుగా ఓటర్ ఎపిక్ కార్డ్ కాపీ, డ్యూటీ ఆర్డర్ కాపి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ సిబ్బంది కార్యాలయ పని వేళల్లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు విధుల్లో ఉంటారని తెలిపారు.

## ఎన్నికల అక్రమాలపై నిఘా



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ లో రాబోవు ఎన్నికల్లో అక్రమాలను నివారించడానికి సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ నిష్ణాతులైన, నిజాయితీగా కృషి చేసిన రిటైర్డ్ ఐఏఎస్, ఐపీఎస్, ఐఆర్ఎస్ అధికారులతో ఎన్నికల నిఘా కార్యక్రమానికి శ్రీకారం చుట్టుతున్నామని సిటిజన్ ఫర్ డెమోక్రసీ కార్యదర్శి డా"నిమ్మగడ్డ రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈనెల 23వ తేదీన గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో జరిగిన ఓటర్ల చైతన్య లఘు చిత్రాల ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సిటిజెన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి అధ్యక్షత వహించారు. డా"నిమ్మగడ్డ రమేష్ కుమార్ ప్రసంగిస్తూ ఆంధ్ర రాష్ట్రంలోని 13 ఉమ్మడి జిల్లాలలో సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ తరఫున ఎన్నికల నిఘాలో భాగంగా పరిశీలకులు మే 9వ తేదీ నుండి క్షేత్రస్థాయిలో పనిచేస్తారని తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ మార్టూరు మరియు శ్రీకారం కళాపరిషత్ లు ఓటర్లను చైతన్యపరచడానికి రూపొందించిన ఐదు లఘు చిత్రాలను డా"నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఆవిష్కరించారు. లఘు చిత్రాలను రూపొందించిన కందిమళ్ళ సాంబశివరావు, జాష్టి అనురాధ, జె.వి.మోహన్ రావు, యస్.జయరావు, టి. సాంబశివరావు, యం. కోటేశ్వరరావు ల బృందాన్ని అభినందించి సత్కరించారు. లఘు చిత్రాల ద్వారా ఓటర్ల ఆలోచనలో, వారి భావాల్లో పెను మార్పులు తీసుకురావచ్చునని ఆలోచింపజేసేవిగా ఉన్నాయని కొనియాడారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ కృషి ఫలితంగా వాలంటీర్లను ఎన్నికల విధుల నుండి దూరం చేయగలిగామని రాజకీయ అభ్యంతరాలు వాలంటీర్లను ఉపయోగించుకోవడాన్ని అడ్డుకట్ట వేయగలిగామన్నారు. మే 1,2 తేదీలలో పెన్షన్ దారులకు వారి ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో జరిగిన విధంగా వృద్ధులని ఇబ్బందిపాలు చేయవద్దని హితవు పలికారు. గ్రామ-వార్డు సచివాలయ సిబ్బందిని, పంచాయితీ సిబ్బందిని, ఇతర ప్రభుత్వ ఉద్యోగులను ఉపయోగించుకుని వృద్ధుల ఇళ్ల వద్దనే పింఛన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్త కార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ లఘు చిత్రాలు సందేశాత్మకంగా ఉన్నాయని ఓటు అమ్ముకోవద్దని, విద్యావంతులు తప్పకుండా ఓటింగ్ లో పాల్గొనాలని , మంచి పరిపాలన అభివృద్ధికి తోడ్పడే అభ్యర్థులను గెలిపించుకోవాలనే ఆలోచనలను లఘు చిత్రాలు అందించాయన్నారు. ప్రభుత్వాలు సంపద సృష్టికి తోడ్పడుతూ సమాజాన్ని అభివృద్ధి వైపు పురోగమించేటట్లు పనిచేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో 33% ఆంధ్రప్రదేశ్ లో రుణాలు ఉండటం 14 లక్షల కోట్లకు చేరి అప్పుల ఊబిలో ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. రంగయ్య, పారదర్శక ఎన్నికల పర్యవేక్షణ సమితి కన్వీనర్ పి.వి. మల్లిఖార్జునరావు, ప్రముఖ ఇంజనీర్ కుర్రి రామ సుబ్బారావు, సూర్య ఇన్వెస్టిగేషన్ వ్యవస్థాపకులు కాళహస్తి సత్యనారాయణ, తెలుగు భాషోద్యమ సమాఖ్య కన్వీనర్ డా" వి. సింగారావు, ప్రముఖ రంగస్థలం నటుడు నాయుడు గోపి, ప్రముఖ న్యాయవాది చిగురుపాటి రవీంద్రబాబు, ప్రముఖ దర్శకుడు చిట్టినేని శివ కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

## గుంటూరు పశ్చిమ లో 38 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్ దాఖలు



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం (94)కు ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు 38 మంది అభ్యర్థులు 55 సెట్ల నామినేషన్లు దాఖలు చేయడం జరిగిందని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కె.రాజ్యలక్ష్మి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నామినేషన్లను ఈ నెల 26 (శుక్రవారం) స్క్రూట్నీ చేసి నిబంధనల మేరకు ఉన్న నామినేషన్ల వివరాలు తెలియచేస్తామన్నారు. ఈ నెల 29వ తేదీ నామినేషన్ల ఉపసంహరణ అనంతరం తుది జాబితా ప్రకటించబడుతుందని పేర్కొన్నారు.

## జగన్ మద్యం బాటిళ్ళలో ప్రాణాంతక కెమికల్స్ - పెమ్మసాని

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'జగన్ ప్రభుత్వం సరఫరా చేస్తున్న మద్యం బాటిళ్ళలో ప్రాణాంతక కెమికల్స్ ఉన్నాయి. స్వయంగా నేను ల్యాబ్ కు పంపించి పరీక్షలు చేయించడం వల్ల అసలు నిజాలు వెలుగులోకి వచ్చాయి.' అని గుంటూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ గారు అన్నారు. కొల్లిపర మండలంలోని జెముదుపాడు, జముదుపాడు పాలెం, చక్రాయపాలెంలో గురువారం జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో తెనాలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ తో పాటు పర్యటించారు. కాగా చక్రాయపాలెంలో స్థానిక నాయకుడు అడపా నాగేశ్వరరావు ఆధ్వర్యం లో సుమారు 100 కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ పార్లమెంట్ పరిధిలో తాము పర్యటిస్తున్న ప్రతి చోట వైసీపీ ఖాళీ అవుతుందని చెప్పారు. ప్రభుత్వం నుంచి రూ. 750 కోట్లను జీతాలుగా తీసుకుంటున్న సలహాదారులు ఈ పిచ్చి బ్రాండ్లతో మద్యం బాటిళ్లను అమాలని సలహా ఇచ్చారన్నారు. 151 సీట్లను ఇచ్చి పాలన చేయమంటే, జగన్ ఓట్ల రాజకీయం చేస్తున్నారు అని విమర్శించారు. అధికారం శాశ్వతం అని భ్రమిస్తున్న జగన్ రైతాంగాన్ని ఏడిపిస్తున్నారని, తమ ప్రభుత్వం వచ్చిన కొద్దినాళ్ళలో రైతులకు సాగు సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు. పాసు పుస్తకాలపై జగన్ ఫోటో అవసరమా!- నాదెండ్ల మనోహర్. రైతుల పొలాలకు ఇచ్చే పుస్తకాలపై జగన్ ఫోటోలు ఎందుకు వేస్తున్నారు? ఎవరి తాత, ముత్తాతల ఆస్తులపై ఎవరి ఫోటోలు వేస్తున్నారు? గడిచిన ఐదేళ్లు రైతాంగాన్ని అష్టకష్టాల పాలు చేశారు. జనసేనకు విలువలతో కూడిన రాజకీయం చేయడం మాత్రమే తెలుసునని, అందులో భాగంగానే పొత్తు నిర్ణయం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా అధ్యక్షుడు గాదె వేంకటేశ్వరావు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు పాటిబండ్ల రామకృష్ణ తదితర స్థానిక, మండల స్థాయి టిడిపి, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు

## గుంటూరు తూర్పు హెల్ప్ డెస్క్ లో నామినేషన్ల పరిశీలన



గుంటూరు, మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా, ఎన్నికల అబ్జర్వర్ ఎస్.పి.కార్తీక గురువారం గుంటూరు తూర్పు(95) రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ను, గురువారం వరకు అందిన నామినేషన్ల వివరాలను పరిశీలించారు. నగర కమిషనర్, తూర్పు రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ మేరకు గుంటూరు తూర్పు నియోజకవర్గంకు ఈ నెల 18 నుండి 25వ తేదీ వరకు అందిన నామినేషన్ల వివరాలను అబ్జర్వర్ కి వివరించారు. ఈ సందర్భంగా అబ్జర్వర్ తూర్పు నియోజకవర్గంలోని ఓటర్లు, పోలింగ్ కేంద్రాల సంఖ్య, సమస్యాత్మక కేంద్రాల వివరాలు, నామినేషన్స్ గూర్చి అడిగి తెలుసుకున్నారు.

## గుంటూరు జిల్లాలో నామినేషన్ల సంఖ్య ఇలా ఉంది

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు పార్లమెంటు నియోజకవర్గానికి 47 మంది, తాడికొండ అసెంబ్లీ నియోజకవర్గానికి 16 మంది, మంగళగిరి నియోజకవర్గానికి 41 మంది, తెనాలి నియోజకవర్గానికి 20 మంది, ప్రత్తిపాడు నియోజకవర్గానికి 15 మంది, పొన్నూరు నియోజకవర్గానికి 18 మంది, గుంటూరు తూర్పు నియోజక వర్గానికి 30 మంది, గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి 38 మంది అభ్యర్థులు తేదీ 18.04.2024 నుండి 25.04.2024 వరకు నామినేషన్లు దాఖలు చేశారు.

# కోలాహలంగా ఉమ్మడి కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ నామినేషన్




పెదకూరపాడు మేజర్ న్యూస్: పెదకూరపాడు నియోజకవర్గ ఉమ్మడి కూటమి అభ్యర్థిగా భాష్యం ప్రవీణ్ నామినేషన్ కార్యక్రమం గురువారం కోలాహలంగా జరిగింది. ప్రవీణ్ సొంత గ్రామమైన పెదపరిమి గ్రామంలోని దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బయలుదేరిన ర్యాలీ 14వ మైలు సెంటర్ మీదుగా అమరావతి చేరుకుంది. అమరావతి సత్తనపల్లి క్రాస్ రోడ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన వేలాదిమంది కార్యకర్తల భారీ ర్యాలీ నడుమ బయలుదేరిన ర్యాలీ లింగాపురం, తాళ్లూరు మీదుగా పెదకూరపాడు చేరుకుంది. గ్రామ గ్రామాన ప్రజలు ప్రవీణ్ కు పూలతో, టపాసులతో ఘన స్వాగతం పలికారు. నామినేషన్ ర్యాలీలో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు కొమ్మలపాటి శ్రీధర్, మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధా తదితరులు పాల్గొనగా ర్యాలీ కార్యకర్తల నినాదాలు, సంబరాల నడుమ విజయవంతంగా కొనసాగింది. అనంతరం పెదకూరపాడు ఎన్నికల కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో సైకో పాలన పోవాలని నవ్యాంధ్ర నిర్మాత చంద్రబాబు సారధ్యంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలో రావడానికి ప్రజలందరూ సిద్ధంగా ఉన్నారని అన్నారు. తనను ఆదరించి ఎంతో ఎండలో కూడా కూరపాడుకు వచ్చి తన నామినేషన్ కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తానని అలాగే నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి నిరంతరం పని చేస్తానని నియోజకవర్గ ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని ప్రవీణ్ కోరారు. అచ్చంపేట, కోసూరు, బెల్లంకొండ మండలాల నుండి పెదకూరపాడు నియోజకవర్గ సీనియర్ నాయకులు కంచేటి సాయిబాబు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నడుమ వేలాది మంది కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి తరలివచ్చారు. అమరావతి మండలం టిడిపి, జనసేన, బిజెపి నాయకులు నూర్జహాన్,వెన్న సాంబశివారెడ్డి, భాష్యం నరసయ్య, అ త్తి మల్ల రమేష్, నెలకుదుటి బుజ్జి మేదరమెట్ల సౌమిత్, మల్లాది విష్ణువర్ధన్, దండ నాగేంద్ర, షేక్ జానీ, వాకా అఖిల్, మేకల వెంకటేశ్వర్లు, కోలా వెంకటేశ్వరరావు, విన్నకోట సాంబశివరావు, పసుపులేటి సత్యనారాయణ, మానురి రమేష్ తదితర నాయకులు ఆధ్వర్యంలో టిడిపి, జనసేన, బిజెపి కార్యకర్తలు, అభిమానులు నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లారు.

# మూడు వారాల్లో ఇసుక, మద్యం మాఫియా నుంచి వినుకొండకు విముక్తి.జీవీ

ఈపూరు మేజర్ న్యూస్: మండలంలోని కొచ్చర్ల, ఈపూరు,ముప్పాళ్ళ, చిట్టాపురం,గోపువారిపాలెం గ్రామాలలో ఎంపీ లావు కృష్ణదేవరాయలుతో కలిసి వినుకొండ తెలుగుదేశం అభ్యర్థి జీవీ ఆంజనేయులు ప్రచారంనిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో మూడు వారాల్లో వినుకొండకు ఇసుక,మద్యం మాఫియా నుంచి విముక్తి లభించబోతుందని హామీ ఇచ్చారు. ఆ రెండింటికీ తోడు బియ్యం అక్రమ రవాణ,భూ కబ్జాలతో వేలకోట్లకు పడగలెత్తిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడిని ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని వారిద్దరు ప్రజలకు పిలుపునిచ్చారు.గురువారం ఈపూరు మండలంలో జీవీ ఆంజనేయులు,లావు శ్రీకృష్ణదేవరాయలు విస్తృత ప్రచారం నిర్వహించారు. కొచ్చెర్ల, ఈపూరు, ముప్పాళ్ల, పొనుగోటివారి పాలెం, చిట్టాపురం, గోపువారి పాలెంలో రోడ్‌షోల్లో పాల్గొని భారీస్థాయిలో ఎన్నికల ప్రచారం చేపట్టారు.ఇంటింటికీ వెళ్లి తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలపై అవగాహన కల్పించి కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు, లావు శ్రీకృష్ణదేవరాయలుకు అడుగడుగునా జనం నుండి అపూర్వ స్వాగతం లభించింది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు.మహిళలు హారతులతో స్వాగతించారు. బొల్లా లాంటి బ్రహ్మరాక్షసులు పోతే కూటమి ప్రభుత్వం తరపున వినుకొండ నియోజకవర్గానికి చేయాల్సిన మంచిపనులు చాలా ఉన్నాయన్నారు. తన జీవితకాలం కల అయిన వరికెపూడిశెల,



వాటర్ గ్రిడ్ పూర్తితో పాటు తెలుగుదేశం అధికారంలోకి రాగానే కొచ్చెర్లలో టీటీడీ కళ్యాణ మండపం ఏర్పాటు చేస్తామని అందుకు తనవంతు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. ఎస్సీ కాలనీలో సామాజిక భవనాన్ని నిర్మిస్తామన్నారు. అయిదేళ్లు గుండ్లకమ్మ వాగు నుంచి హద్దు అదుపు లేకుండా ఇసుక అమ్ముకొని ఎమ్మెల్యే బొల్లా వందల కోట్లు సంపాదిస్తున్నారని విమర్శించారు. గ్రామగ్రామాన బెల్టు షాపులు పెట్టించి క్వార్టర్ సీసాపై బీ ట్యాక్స్ పేరిట అదనంగా 50 రూపాయలు వసూలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదలకు దక్కాల్సిన రేషన్ బియ్యాన్ని కిలో రూ.10కి కొని రూ.30 చొప్పున వేల టన్నులు అమ్ముకుంటున్నారని ఆరోపించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఓటు ఆయుధంతో ఈ అవినీతి, అక్రమాలన్నిటికీ బుద్ధి చెప్పాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కనీసం రెండు పంటలకు సాగునీరు రావాలంటే తెలుగుదేశం కూటమి అధికారంలోకి రావాలన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో సాగర్ కుడి కాల్వ నుంచి నీరిచ్చే పరిస్థితి లేదని, మహారాష్ట్రలో వరదలు రావో ఆ సంవత్సరం అంతా మన ప్రాంతానికి నీళ్లు రావన్నారు. ఎందుకంటే అటు తెలంగాణ, రాయలసీమకు శ్రీశైలం నుంచి పూర్తిగా నీళ్లు తీసుకెళ్తున్నారని, శ్రీశైలంలో వదిలితేనే సాగర్‌కు వస్తాయని, సాగర్ నుంచి వదిలితేనే మనకొస్తాయన్నారు. ఈ సంవత్సరం అదే అయిందని, శ్రీశైలం నుంచి చుక్క నీరు రాలేదన్నారు. రైతులకు నీరు అందించలేని పరిస్థితి వచ్చిందన్నారు.ఈ పరిస్థితి పూర్తిగా మారాలంటే తెలుగుదేశం అధికారంలోకి రావాలన్నారు. గోదావరి జలాలను తీసుకొచ్చి నకరికల్లు వద్ద సాగర్ కాల్వలోకి కలిపితేనే మన ప్రాంతానికి నీళ్లు వస్తాయన్నారు.గోదావరి జలాలు వస్తేనే సాగర్ కుడి కాల్వ కింద స్థిరీకరణ జరుగుతుందన్నారు. ఎక్కడికి వెళ్లినా ధరలన్నీ పెరిగాయని ఆడబిడ్డలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, ఇల్లు గడవడం కూడా చాలా కష్టంగా ఉందని చెబుతున్నారన్నారు. చేతుల్లో డబ్బులు మిగలడం గగనంగా మారిపోయిందని మహిళలంతా చెబుతున్నారని అన్నారు. జాబు రావాలంటే బాబు రావాల్సిందేనని చెప్పారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకుడు నిశ్శంకర శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# పిడబ్ల్యుడి కాలనీలోని స్థలాలను పేదలకు కేటాయిస్తా : బ్రహ్మరెడ్డి



మాచర్ల ప్రతినిధి, మేజర్ న్యూస్: మాచర్ల నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మరెడ్డి గురువారం పి డబ్ల్యూ డి కాలనీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహి ంచారు. ఆ ప్రాంతాన్ని పర్యటించిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ స్థలాలను తన అనుచరులకు దోచిపెట్టారని ఒక్కొక్కరికి నాలుగు నుంచి ఐదు సెంట్లు ఇష్ట రాజ్యాంగ పంచారని తీసుకున్నవారు ఇళ్ల నిర్మాణానికి బదులుగా వ్యాపార సముదాయాలు ఏర్పాటు చేసుకునేలా కట్టారని, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే పిడబ్ల్యుడి కాలనీ లోని స్థలాలపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. అలాగే ఇల్లు లేని అర్హులైన నిరుపేదలకు ఈ స్థలాలు కేటా ఇస్తామన్నారు. కాలనీలో అంతర్గత రహదారులు, డ్రైనేజీ తో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కొమర దుర్గారావు, కొమ్ము సంతోష్, లెనిన్ బాబు, బొల్లెద్దుల ప్రకాష్, బుల్లెద్దుల బాబు, గురవారెడ్డి, నక్షత్ర ప్రసాద్, ఓర్సు క్రాంతి కుమార్, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# వైసీపీ నుండి టిడిపిలోకి చేరికలు



వినుకొండ మేజర్ న్యూస్: తిమ్మాపురం గ్రామం నుండి వైసీపీ నీ వీడి టీడీపీ లోకి దాదాపు 11 కుటుంబాలు చేరారు.వీరందరినీ వినుకొండ నియోజకవర్గ టిడిపి,జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి జీ.వీ ఆంజనేయులు,నరసరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు కృష్ణదేవరాయలు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

# మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణరెడ్డి సమక్షంలో భారీ చేరికలు



కారంపూడి మేజర్ న్యూస్ : కారంపూడి మండలం ఒప్పిచర్ల గ్రామంలో పొట్టిశ్రీరాములు కాలనీకి చెందిన 25 వడ్డెర సామజికవర్గానికి చెందిన కుటుంబాలు టీడీపీని విడి వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి సమక్షంలో గురువారం వైసీపీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి కండువా కప్పి సాధారంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమభివృద్ధికి ఆకార్షితులై టీడీపీని విడి వైసీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా జై జగన్, జై పిఆర్కే అంటూ నినాదాలు చేశారు. ఇకనుండి తమంతా పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి వెంట ఉండి అయన గెలుపుకు కృషిచేస్తామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఒప్పిచర్ల సర్పంచ్ ఏడుకొండలు, లాజర్, వడ్డెర సంఘం నాయకులు కారంపూడి 4 ఎంపిటీసీ వేముల. లింగయ్య, ఎంపిపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, జడ్పీటీసీ షఫీ, కారంపూడి మండల వైసీపీ ఎన్నికల ఇంచార్జి దొర్నాల. సాంబిరెడ్డి, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, ఒప్పిచర్ల వైసీపీ నాయకులు కాట. శ్రీనివాసరావు, కొంగర. సుబ్రహ్మణ్యం, చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి, బొంకూరి. నాగేశ్వరరావు, కొమ్ము. చంద్రశేఖర్, పాతూరి. రామిరెడ్డి, కిల్లా. కాశీ, ఒప్పిచర్ల వైసీపీ నాయకులు, ఒప్పిచర్ల వడ్డెర సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్ధిగా సాంబశివుడు నామినేషన్




తెనాలి,మేజర్ న్యూస్: తెనాలి నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్ధిగా డాక్టర్ చందు సాంబశివుడు గురువారం దాఖలు చేశారు. ఎట్టకేలకు ఆఖరి క్షణంలో అధిష్టానం తగిన గుర్తింపునిచ్చింది.చందు సాంబశివుడు ఏళ్ళ నుండి కాంగ్రెస్ లో ఉంటూ ఏసమస్యవచ్చినా నేను ఉన్నానంటూ పార్టి కోసం పాటుపడే తత్వం ఉన్న మంచి జగన్,మోడీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టటంలో దిట్ట సాంబశివుడు.ఆలస్యంగా గుర్తించిన ఏపీసీసీ అద్యక్షురాలు షర్మిల ముందు నిర్ణయించిన బషీర్ కాదని చివరిక్షణంలో సాంబశివునికి బీ ఫారం అందించారు.

## స్వతంత్ర అభ్యర్థిగా అశోక్ కుమార్ నామినేషన్



తెనాలి,మేజర్ న్యూస్: నియోజకవర్గ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా కొల్లిపర మండలం చివలూరు గ్రామానికి చెందిన అంబేద్కరిస్ట్,ది బుద్దీస్ట్ యండ్రపాటి అశోక్ కుమార్ గురువారం నామినేషన్ దాఖలు చేశారు.ప్రజా ఉద్యమాల పరిశోధన కేంద్ర కార్యాలయం విమానం మేడ ఎదురు దేవిచౌక్ దగ్గర నుండి బయల్దేరి పోస్ట్ ఆఫీస్ మీదగా సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈయన వ్యవసాయ కుటుంబంలో జన్మించి ఇంజనీరింగ్ లో పీజీ,ఎంఏ విద్యనభ్యసించి అన్యాయం జరిగే పేదల పక్షాన నిలబడ్డాడు. దళిత, దలితేతరుల కోసం అహర్నిశలు కృషి చేసే, ఎన్నో వేదికల మీద దళితుల అభివృద్ధి కొరకు ప్రసంగాలు చేసే అశోక్ కుమార్ ని గెలిపించాలని పలు వక్తలు అభిప్రాయం వ్యక్త పరుస్తున్నారు.

## నామినేషన్ వేసేందుకు ప్రయత్నించిన విడదల రజని అనే మహిళ అదృశ్యం ?

**– గుంటూరులో ఆసక్తికర పరిణామం**

**– తన భార్య ను అపహరించారని భర్త ఫిర్యాదు**

గుంటూరు క్రై%శీ%, మేజర్ న్యూస్: గుంటూరులో పశ్చిమ అసెంబ్లీ స్థానంలో బుధవారం అత్యంత ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది. గుంటూరు పశ్చిమ స్థానానికి నామినేషన్ వేసేందుకు విడదల రజని అనే మహిళ ప్రయత్నించింది. అయితే తన భార్య విడదల రజనిని నామినేషన్ దాఖలు చేయనివ్వకుండా కొందరు వ్యక్తులు అపహరించారంటూ ఏసుభక్త నగర్ కు చెందిన అను రాఘవరావు నగరంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. తన భార్యను కారులో తీసుకెళ్లారని రాఘవరావు ఆరోపించాడు. దీనిపై న్యాయవాది శోభారాణి స్పందించారు. నామినేషన్ వేయకుండా ఓ మహిళను అడ్డుకోవడం దారుణమని పేర్కొన్నారు. వైసీపీ నేతలు, పోలీసుల సాక్షిగా విడదల రజని అనే మహిళను ఎత్తుకెళ్లారని ఆమె ఆరోపించారు. నామినేషన్ కు వెళుతున్న వారిని అపహరించడమేంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. అపహరణకు గురైన మహిళలను తక్షణమే ఆమె భర్త వద్దకు చేర్చాలని న్యాయవాది శోభారాణి డిమాండ్ చేశారు. పోలీసులు వైసీపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆమె ఆరోపించారు. ఇలాంటి అరాచకాలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని చెప్పారు. కాగా, ఏపీ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని గుంటూరు పశ్చిమ స్థానం నుంచి పోటీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు అదే పేరుతో ఉన్న మరో మహిళ ఈ స్థానం నుంచే నామినేషన్ వేసేందుకు ప్రయత్నించడం, ఆమె కిడ్నాప్ కు గురైందంటూ భర్త పోలీసులను ఆశ్రయించడం గుంటూరు రాజకీయాలను ఆసక్తికరంగా మార్చింది. ఈ వివాదం కొనసాగుతూ ఉండగా రజనీ తరపున మరొక వ్యక్తి నామినేషన్ దాఖలు చేసినట్లు సమాచారం.

## వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న యరపతినేని నిఖిల్



దాచేపల్లి మేజర్ న్యూస్ : మండలంలోని కేసానుపల్లి గ్రామంలోని మీసాల మోషే కుమారుడు మీసాల విజయ్ సాగర్ ,లావణ్య ల వివాహ వేడుకలలో గురువారం ముఖ్యఅతిథిగా పాల్గొని , నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు నెల్లూరి రామకోటయ్య , నెల్లూరి రామారావు , కొల్లూరి నాగేశ్వరరావు ,బొల్ల కిట్టారావ్ , నెల్లూరి కోటయ్య , నెల్లూరి హనుమంతరావు , షేక్ జానయ్య , చెట్టి పోగు యేసయ్య , వినుకొండ సుధీర్ కుమార్ , చెట్టి పోగు పెద్ద పాపయ్య ,శ్రీపతి ప్రసాద్ ,చెట్టి పోగు యేసు దానం ,శ్రీపతి లింగయ్య , మీసాలు యిర్మియా , చెట్టిపోగు యేసు పాదం , తదితరులు పాల్గొన్నారు.

# పేదల భవిష్యత్తుకు పునాదులు వేసిన జగన్



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో పేదల బంగారు భవిష్యత్తుకు ఈ ఐదేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి గట్టి పునాదులు వేశారని, మరొక్క అవకాశం ఇస్తే ఆ పునాదుల మీద బహుళ అంతస్తుల సౌధాన్ని నిర్మిస్తారని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ గుంటూరు వెస్ట్ నియోజకవర్గ అభ్యర్థి విడదల రజిని అన్నారు. గుంటూరు నగరంలోని 35, 20వ డివిజన్లలో గురువారం జరిగిన మనతో మన రజినమ్మ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలతో ఓ పక్క పేదలకు సంక్షేమ పథకాలు అందజేస్తూనే మరోపక్క ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆస్పత్రులను అభివృద్ధి చేశారని, పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి తెచ్చారని, పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చి, ఇళ్లు కట్టించి ఇస్తున్నార న్నారు. ఈ విధంగా రాష్ట్రంలో పేదల జీవన ప్రమాణాలు పెంపునకు జగన్ గట్టి పునాదులు వేశారని, ఇందుకు కేంద్ర ప్రభుత్వ గణాంకాలే నిదర్శనమని చెప్పారు. పేదల అభ్యున్నతి గిట్టని ప్రతిప క్షాలు జగనన్న వేసిన పునాదులు కూల్చేయాలని చూస్తున్నాయని, అందులో భాగంగానే పెత్తందారీ పార్టీలన్నీ ఒక్కటయ్యాయని అన్నా రు. రానున్న ఎన్నికలు పేదలకు, పెత్తందారులకు మధ్య జరిగే యుద్ధమని, ఈ యుద్ధంలో పేదలంతా జగనన్నకు మద్దతు ఇవ్వాలని కోరారు.

**రజినమ్మను గెలిపించాలి : మద్దాళి గిరి**

వైఎస్సార్ సీపీ గుంటూరు నగర అధ్యక్షుడు మద్దాళి గిరి మాట్లాడుతూ కుల,మత, పార్టీల కతీతంగా అందరి సంక్షేమం కోరుకునే మంచి మనసున్న వ్యక్తి మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ అని అన్నారు. జగనన్నను మరోసారి సీఎం చేస్తే పేదలకు మరింత మంచి జరుగుతుందన్నారు. గుంటూరు వెస్ట్‌లో ఎమ్మెల్యేగా వైఎస్సార్ సీపీ అభ్యర్థి మంత్రి విడదల రజినికి, గుంటూరు ఎంపీగా కిలారి రోశయ్యకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఉదయం మంత్రి రజిని నగరంలోని 35 వ డివిజన్ పరిధిలో జూట్‌మిల్లు, టీజేపీఎస్ కాలేజీ, రామానుజ కూటం, కృష్ణనగర్, కుందుల రోడ్డు, జార్జి పేట, పట్టాభిపురం మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో పర్యటించారు. కార్యక్రమంలో డివిజన్ ఇన్‌చార్జి టీఎల్‌వీ ఆంజనేయులు, వైఎస్సార్ సీపీ నాయకులు తాడికొండ శ్రీదేవి, ఇన్నారెడ్డి, పవన్ సాహు, అంజి, మాణిక్యరావు, బడుగు రమణ, రమణారెడ్డి, హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. సాయంత్రం 20 వ డివిజన్ పరిధిలోని నల్లచెరువు 21, 22, 23, 24 లైన్లలో మంత్రి రజిని పర్యటించారు. కార్యక్రమంలో ఖాజా మొహియుద్దీన్, శ్యామ్ శేఖర శర్మ, షేక్ ఇబ్రహీం, నాగూర్, షేక్ రఫీ, బాషా, శివారెడ్డి, షేక్ షహీరా, షేక్ బాబు, షేక్ అల్తాఫ్, షేక్ అబ్దుల్, రవి, గడ్డం శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు తూర్పు సిగ్మెంట్లో అభివృద్ధి ఏది?

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : తూర్పు నియోజకవర్గం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే... గుంటూరు తూర్పు నియోజ కవర్గం అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందని తూర్పు కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ విమర్శించారు. గురువారం తూర్పు నియోజకవర్గం 10వ డివిజన్ లో జరిగిన ప్రజా దీవెన యాత్రలో భాగంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ 10వ డివిజన్ లో జున్ను షాహిద్ నగర్, సుద్దపల్లి డొంక రోడ్ ప్రాంతాలు అధ్వనంగా ఉన్నాయని, వైస్సార్సీపీ ప్రభుత్వం లో ఎమ్మెల్యే ముస్తఫా నియోజకవర్గాన్ని పట్టించుకోకుండా గాలికి వదిలేసారని దయ్యబట్టారు. ఎంతో రద్దీగా ఉండే సుద్దపల్లి డొంక రోడ్ ను అభివృద్ధి చేయకుం డా తాత్సర్యం చేశాడని తెలిపారు. అనేక మార్లు కొబ్బరికాయలు మాత్రం కొట్టాడని పనులు మాత్రం ప్రారంభించలేదని విమర్శించారు. అనధికార



హోదాలో ప్రస్తుత వైసిపి అభ్యర్థి నూరి ఫాతిమా కూడా కొబ్బరికాయ కొట్టిందని తెలిపారు.బహుశా వారికి కమీషన్ లు రావనే ఉద్దేశ్యంతో పనులు ప్రారంభం కాలేదని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మురికి వాడలను లేకుండా సురక్షిత గృహలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. రానున్న ఎన్నికల్లో కూటమి ప్రభుత్వంఅధికారం లోకి వస్తే అమలు చేయనున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిం చారు. అభివృద్ధి, సంక్షేమమ్ రెండు కళ్ళుగా భావించి నారా చంద్రబాబు నాయుడు పరిపాలన చేస్తారని తెలిపారు. యువతకు ప్రాధాన్యత ఇచ్చి ఉద్యోగ కల్పన లపై దృష్టి సారిస్తారని తెలిపారు. అదేవిధంగా పార్లమెంట్ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తనను సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమం లో కార్పొరేటర్ షేక్. మీరావలి, తెదేపా నాయకులు రియాజ్, కందుకూరి వెంకట్, కూరకుల ప్రభాకర్, నల్లమోతు అజయ్, కరీము ల్లా, కుమార్, సత్యనారాయణ, అఖాని, శేఖర్, నాగరాజు, జనసేన నాయకులు దాసరి అశోక్, నాగమల్లిక, బిజెపి నాయకులు కె. నాగమణి, మల్లేశ్వరి, రెహమత్ తదితరులు పాల్గొన్నారు.

# గతంలో ఇచ్చిన హామీలు అమలు చేసా



కారంపూడి మేజర్ న్యూస్ : గతంలో ఇచ్చిన హామీలు నూటికి నూరు శాతం అమలు చేసానని అంతేకాకుండా అర్హతఉన్న ప్రతిఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించానని మళ్ళీ ఆశీర్వాదిస్తే నియోజ కవర్గన్ని మరింత అభివృద్ధి చేస్తాను అంటూ మాచర్ల వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి అన్నా రు. గురువారం మాచర్ల నియోజకవర్గ పరిధిలోని కారంపూడి మండలం చినకొదమగుండ్ల, ఇనుపరా జుపల్లి, భట్టువారిపల్లి, గాదెవారిపల్లి గ్రామాలలో ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో భాగంగా రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షో కార్యక్రమనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ముం దుగా చినకొదమగుండ్ల చేరుకున్న మాచర్ల నియో జకవర్గ వైసీపీ అభ్యర్థి పిన్నెల్లి. రామకృష్ణరె డ్డిని మహిళలు గుమ్మడికాయి హరతులతో స్వాగతం పలికారు. ఈ సంద ర్భంగా పిన్నెల్లి. రామకృష్ణరెడ్డి మాట్లా డుతూ పేదప్రజలకు సంక్షేమ పథకాలు అందాలం టే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నకు అండగా నిలవా లాని ఈ సందర్బంగా అయన కోరారు. అంతేకాకుండా బీ.సీలకు సమూచిత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని నరసరావుపేట పార్లమెంట్ చరిత్రలో మొట్టమొదటిసరిగా బీసీ యాదవ సామాజిక వర్గానికి చెందిన అనిల్ కుమార్ యాదవ్ కు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇచ్చిందని ప్రజలు ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి ఎమ్మెల్యేగా నన్ను ఎంపీగా అనిల్ కుమార్ యాదవ్ ను ఆశీర్వాదించాలని ఈ సందర్బంగా అయన ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంపిపి బొమ్మిన. సావిత్రి అల్లయ్య, చినకొదమగుండ్ల సర్పంచ్ కోటిరెడ్డి, మాజీ సర్పంచ్ వీరరెడ్డి, మండల వైసీపీ అధ్యక్షులు కొంగర. సుబ్రహ్మణ్యం,జడ్పీటీసీ షఫీ, షేక్. అక్బర్, సొసైటీ చైర్మన్ కొమ్మిరెడ్డి. నల్లగురువారెడ్డి, మిరియాల వైసీపీ నాయకులు కొమ్మిరెడ్డి. ఎర్రగురువారెడ్డి, యువజన విభాగం నాయకులు చిలుకూరి. చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీపి మేకల. శ్రీనివాసరెడ్డి, మార్కెట్ యార్డ్ చైర్మన్ కొమ్ము. చంద్రశేఖర్, పాతూరి. రామిరెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు వెంకటరమణ, సోషల్ మీడియా కన్వినర్ జక్కిరెడ్డి. నాగిరెడ్డి, సచివాలయ కన్వినర్ అల్లు. వెంకటేశ్వరరెడ్డి, చింతల. శ్రీనివాసరావు, చల్లా. ప్రసాద్, కారంపూడి సర్పంచ్ రామావత్. ప్రమీలబాయి తేజానాయక్, కోమెర. పిచ్చయ్య, వేముల. లింగయ్య, ఇనుపరాజుపాల్లి సర్పంచ్ శేఖర్, బుచ్చిరెడ్డి, అంజి, కృష్ణ, అంకారావు, శ్రీను, గాదెవారిపల్లి వైసీపీ నాయకులు బైరెడ్డి. చిన్నశ్రీనివాసరెడ్డి, కోటిరెడ్డి, కొండల్ రెడ్డి, బసిరెడ్డి, బుచ్చిరెడ్డి, సైదారెడ్డి, వెంకటరెడ్డి, గురజాల. రామారావు, సైదా, మైనారిటీ నాయకులు యాసిన్, మీరా, తదితర వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.